# ప్రజాశక్తి

ఆదివారం 1 జూన్ 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు


# బలవంతపు బదిలీలు

- పిఎస్‌హెచ్‌ఎంలుగా వెళ్లాలని 219 మందితో జాబితా
- టీచర్ల బదిలీల్లో కొనసాగుతున్న గందరగోళం

ప్రజాశక్తి-గుంటూరు

ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియలో గందరగోళం కొనసాగుతోంది. విద్యాశాఖ గంటకో నిర్ణయం చేస్తూ ఉపాధ్యాయుల్ని తీవ్ర మానసిక ఒత్తిడికి గురి చేస్తోంది. ముందు ప్రకటించిన మార్గదర్శకాలు కూడా పాటించకుండా విద్యాశాఖ వ్యవహరిస్తున్న తీరుపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. రెండ్రోజుల క్రితం హడావుడిగా హెచ్‌ఎంల ప్రమోషన్ల ప్రక్రియ నిర్వహించిన విద్యాశాఖ తాజాగా మరో అసంబద్ధమైన నిర్ణయం చేసింది. 2023లో ప్రమోషన్ పొంది, హైస్కూల్స్‌లో పనిచేస్తున్న జూనియర్ స్కూల్ అసిస్టెంట్లను ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేస్తున్న పిఎస్‌హెచ్‌ఎం (మోడల్ స్కూల్స్)లుగా వెళ్లాలని నిర్బంధం చేస్తున్నట్లు తెలిసింది. ఈ మేరకు శనివారం రాత్రి పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం నుండి ఉమ్మడి గుంటూరు జిల్లాకు సంబంధించి 219 మంది ఉపాధ్యాయులతో కూడిన జాబితా వచ్చినట్లు సమాచారం. వీరు బదిలీలకు దరఖాస్తు చేసినా, చేయకపోయినా, రేషనలైజేషన్‌లో ప్రభావితం అయినా.. కాకపోయినా, లాంగ్ స్టాండింగ్ అయినా.. కాకపోయినా ఎట్టి పరిస్థితుల్లో పిఎస్ హెచ్‌ఎంలుగా వెళ్లాలని నిర్దేశిస్తుంది. దీంతో సదరు పోస్టుపై ఆసక్తి లేని ఉపాధ్యాయులు తలలు పట్టుకుంటున్నారు.

పాఠశాలల వర్గీకరణలో భాగంగా ఉమ్మడి గుంటూరు జిల్లాలో 790 మోడల్ స్కూల్స్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. వాటికి హైస్కూల్స్‌లో పనిచేసే స్కూల్ అసిసెట్టంట్లను ప్రధానోపాధ్యాయులుగా నియమిస్తామని ప్రకటించింది. ఆయా ఖాళీల్లో ఎల్‌ఎఫ్‌ఎల్ హెచ్‌ఎంలుగా ఉన్న సుమారు 270 మందిని పిఎస్‌హెచ్‌ఎంలుగా కొనసాగిస్తామని విద్యాశాఖ చెప్పింది. మిగిలిన ఖాళీల కోసం స్కూల్ అసిస్టెంట్ల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్న క్రమంలో శనివారం రాత్రి అర్థాంతరంగా 219 మంది ఉపాధ్యాయులతో కూడిన జాబితా విడుదలైంది. వీరు హైస్కూల్స్‌లో పనిచేస్తున్న వివిధ సబ్జెక్టుల టీచర్లు. జాబితాలో గణితం 92, తెలుగు 34, ఇంగ్లీషు 90, ఉర్దూ 3 ఉపాధ్యాయులున్నారు. వీరాంతా 2023లో ఎస్‌జిటి నుండి ప్రమోషన్ పొందిన వారు. వీరిని ఇప్పుడు పిఎస్‌హెచ్‌ఎంలుగా తప్పనిసరి బదిలీ చేయటం వెనుక ఉన్న ▶ 2లో

## విద్యుత్ స్మార్ట్‌మీటర్ల పేరుతో ప్రజలపై భారాలు

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాబూరావు

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న సిపిఎం నేత సిహెచ్ బాబురావు

రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా అమృత్ సిటీలుగా వున్న గుంటూరు, మంగళగిరి, రాజధాని ప్రాంతంలో అదాని ఒప్పందంలో భాగంగా విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించడానికి ప్రభుత్వం సిద్ధమైందని, ఈ పేరుతో ప్రజలపై భారాలు మోపడానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు సిహెచ్.బాబూరావు పిలుపునిచ్చారు. శనివారం బ్రాడీపేటలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈమని అప్పారావు అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం జరిగింది. బాబూరావు మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విద్యుత్ బిల్లుల భారం తగ్గిస్తామని కూటమి మేనిఫెస్టోలో చెప్పారన్నారు. శ్వేతపత్రాలు విడుదల చేసి గత ప్రభుత్వంపై విమర్శలు చేయడం తప్ప, విద్యుత్ వినియోగదారులను ఆదుకొనే చర్యలు తీసుకునే ప్రయత్నం చేయకుండా, గత ప్రభుత్వం బాటలోనే వడివడిగా ప్రజలపై భారాలు మోపుతోందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెండుసార్లు సర్దుబాటు ఛార్జీల పేరుతో 15,485 కోట్లు భారం మోపిందని తెలిపారు. నాడు అదానీతో చేసుకున్న సెకీ ఒప్పందానికి వ్యతిరేకంగా కోర్టులో కేసులు వేసి, నేడు అదే ఒప్పందాన్ని అమలు చేయడానికి సిద్దం అయ్యారన్నారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో గుంటూరు, మంగళగిరి, రాజధాని ప్రాంతాల్లో స్మార్ట్ మీటర్లు బిగించానికి రాష్ట్ర ప్రభుత్వం యత్నిస్తున్నట్లు తెలిపారు.ప్రజలపై మరింత భారాలు మోపే ఈ స్మార్ట్ మీటర్ల బిగింపునకు వ్యతిరేకంగా ప్రజలంతా ఉద్యమించాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ మాట్లాడుతూ విద్యుత్ స్మార్ట్‌మీటర్లు బిగింపునకు వ్యతిరేకంగా పెద్దఎత్తున ప్రచారం చేయాలన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇళ్ల పట్టాలిస్తామని చేసిన వాగ్దానం అమలు చేయాలన్నారు. గత ▶ 2లో

ప్రత్తిపాడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యం కోసం వచ్చిన వారు

## ఫీవర్ ఫియర్

### ప్రత్తిపాడు సిహెచ్‌సికి పదుల సంఖ్యలో జ్వరపీడితులు

### గ్రామాల్లో అధ్వాన పారిశుధ్యమే కారణమని విమర్శలు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

టైఫాయిడ్‌తో బాధితురాలిని పరీక్షిస్తున్న వైద్యులు

వారం రోజులుగా వానల నేపథ్యంలో జ్వరాలు ప్రబలుతున్నాయి. ఈ కాలంలోనే నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో 40 కేసులు నమోదవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. జ్వర పీడితుల్లో వైరల్ ఫీవర్, టైఫాయిడ్ బాధితులు 14 మంది ఉండడం గమనార్హం. వాతావరణం మార్పులతోపాటు డ్రెయినేజీ సమస్యలు, దోమల వ్యాప్తితో ఎక్కువ మంది జ్వరాలబారిన పడుతున్నారు. విద్యుత్ కోతల కారణంగా దోమల దాడి మరింత అధికంగా ఉంటోంది. వ్యర్థాలను రోడ్ల వెంటే వేయడం, దోమల నియంత్రణకు ఉపయోగించే ఫాగింగ్ ▶ 2లో

## అవినీతిపై కౌన్సిల్లో నిలదీత

### తనకేమీ తెలీదన్న చైర్మన్ - రాజీనామా సవాలు విసిరిన కౌన్సిలర్

ప్రజాశక్తి-చిలకలూరిపేట

మున్సిపల్ నిధులను దారి మళ్లించిన అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి ఇక్కుర్తి గంగా భవాని అవినీతి విషయంలో సత్యప్రమాణకంగా తన ప్రమేయం లేదని మున్సిపల్ చైర్మన్ ఎస్.కె.రఫాని అన్నారు. పత్రికల్లో వచ్చిన వార్తలతో తనకు సంబంధం లేదన్నారు. మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం శనివారం వాడీవేడిగా జరిగింది. చైర్మన్ మాట్లాడుతూ గంగా భవాని విషయమే కాదు.. పంజాబ్ నేషనల్ బ్యాంకు గుంటూరు బ్రాంచ్‌లో మున్సిపల్ ఆస్తులు తాకట్టు విషయమూ తనకు తెలీదన్నారు. మున్సిపల్ నిధుల దారి మళ్లింపుపై 'ప్రజాశక్తి'లో వచ్చిన వార్త క్లిప్పింగులను ఇతర కౌన్సిలర్లకు పదో వార్డు కౌన్సిలర్ బేరింగుల మౌలాలి పంచుతూ ప్రశ్నించారు. ఈ అంశంపై 6వ వార్డు కౌన్సిలర్ సిహెచ్.పార్వతి, 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు చర్చకు పట్టు బట్టడంతో చైర్మన్ స్పందించారు. ఆ విషయాలు తనకు తెలియమని, అనారోగ్యంతో బాధపడుతున్న తనను ఒక్క అధికారి కూడా వచ్చి పలకరించలేదని అన్నారు. తనపై ఉన్నతాధికారులకు అన్యాయంగా ఫిర్యాదు చేశారని చెప్పారు. అయితే చైర్మన్ హోదాలో ఉన్న వ్యక్తికి ఏమీ తెలియదని అనడం నమ్మశక్యంగా లేదని కౌన్సిలర్ కోటా నాయక్ అన్నారు. అవినీతి జరగలేదని నిరూపిస్తే తాను రాజీనామా చేస్తానని చైర్మన్‌కు సవాలు విసిరారు. గంగా భవాని ▶ 2లో

అవినీతిపై ప్రశ్నిస్తున్న కౌన్సిలర్లు.. మాట్లాడుతున్న చైర్మన్ రఫానీ (ఇన్‌సెట్)

మాట్లాడుతున్న జెడ్‌పి చైర్‌పర్సన్ హెనీక్రిస్టినా

## మొక్కుబడిగా జెడ్పీ స్థాయి సంఘం సమావేశాలు

ప్రజాశక్తి-గుంటూరు

జెడ్పీ స్థాయి సంఘం సమావేశాలు శనివారం జెడ్పీ కార్యాలయంలో నిర్వహించారు. వ్యవసాయ సీజన్ ప్రారంభం అవటం, పాఠశాలల పున:ప్రారంభం అవుతున్న నేపథ్యంలో ఆయా అంశాలపై పెద్దగా చర్చ జరగలేదు. జెడ్పీటీసీలు తప్ప ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ఎవరూ సమావేశాలకు హాజరు కాలేదు. రెండవ స్థాయి సంఘ సమావేశం కోరం లేక వాయిదా పడింది. 1, 4, 7 స్థాయి సంఘ సమావేశాలకు ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా అధ్యక్షత వహించారు. మూడవ స్థాయి సంఘ సమావేశానికి దుగ్గి ఎంపిటిసి శెట్టిపల్లి యలమంద అధ్యక్షత వహించగా ఐదవ స్థాయి సంఘ సమావేశానికి తెనాలి జెడ్‌పిటిసి పిల్లి ఉమా ప్రణతి అధ్యక్షత వహించారు. 6వ స్థాయి సంఘ సమావేశానికి వైస్ ఛైర్‌పర్సన్ బత్తుల అనురాధ అధ్యక్షతన జరిగింది. అయితే మూడవ స్థాయి సంఘ సమావేశానికి ముందుగా వైస్ చైర్మన్ నర్సిరెడ్డి అధ్యక్షత వహించాల్సి ఉండగా, ఆయన గైర్హాజరు అవటంతో దుగ్గి జెడ్పీటిసి యలమంద ఆ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఆయా సమావేశాలలో గ్రామాల్లో నెలకొన్న పారిశుధ్యం, డ్రెయినేజీ వ్యవస్థ, సీజనల్ వ్యాధులు, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్‌శాఖ, గ్రామీణ నీటి సరపర, విద్యుత్, జల ▶ 2లో

## అవినీతిపై కౌన్సిల్లో నిలదీత

(మొదటి పేజీ తరువాయి)

అవినీతి వల్ల 15 మంది ఉద్యోగులు బలయ్యారన్నారు. ఆమె నుండి రూ.12 లక్షలు రికవరీ చేశామని, ఇంకా రూ.22 లక్షలు రావాల్సి ఉందని, ఆమెకోసం పోలీసులు వెదుకుతున్నారని కమిషనర్ హరిబాబు చెప్పారు. మున్సిపల్ కార్యాలయంలో జరిగిన అవినీతిపై ప్రత్యేకంగా ఆడిట్ జరుగుతోందన్నారు. 4వ వార్డు టిడిపి కౌన్సిలర్ గంగా శీనివాసరావు మాట్లాడుతూ మాజీ మంత్రి విడదల రజిని ఇంటి వద్ద డ్రెయినేజీ కాలువను మళ్లించారని తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కాల్వల మళ్లింపుపై కారణాలు చెప్పాలని ప్రశ్నించగా సమగ్ర సర్వే చేయించి దాని అధారంగా చర్యలు తీసుకుంటామని కమిషనర్ బదులిచ్చారు. డ్రెయినేజీ సమస్యలపై 34వ వార్డు కౌన్సిలర్ ప్రస్తావించారు. నీటి సరఫరా అంశంపై ఒ ప్రశ్నకు కమిషనర్ సమాధానమిస్తూ చెరువు వద్ద మోటారు రిపేరు కారణంగా తంద్రి సన్నిధికి రెంద్రోజులు నీరు సరఫరా చేయలేకపోయామని తెలిపారు. కోఆప్షన్ సభ్యులు మస్తాన్‌రావు మాట్లాడుతూ చిలకలూరిపేట ప్రజలకు ఎన్నో మంచి పనులు చేసిన మైలవరపు గుండయ్య పేరుతో ఆర్చి నిర్మాణం చేస్తే అభ్యంతరం లేదని, కానీ వారి బంధువుల పేరుతో అయినందును తాము వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. విలీన గ్రామాలైన గణపవరాన్ని మురుగునీరుతో ముంచేత్తుతోందని కౌన్సిలర్ వలెటి వెంకటేశ్వరరావు ప్రశ్నించారు. విలీన అంశం కోర్టులో ఉన్న కారణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేపోతున్నామని కమిషనర్ తెలిపారు. అనంతరం అజెండాలోని 21 అంశాలను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది.

## బలవంతపు బదిలీలు

(మొదటి పేజీ తరువాయి)

నిబంధనలు ఏమిటో ఎవరికీ అంతుపట్టట్లేదు. కాగా హైస్కూల్స్‌లో పోస్టులు తగ్గించే ప్రయత్నంలో భాగంగా అధికంగా ఉన్న ఆయా సబ్జెక్టు టీచర్లను ఎంపిక చేశారని, ఆశించిన స్థాయిలో పిఎస్‌హెచ్‌ఎం పోస్టులకు దరఖాస్తులు రాకపోవటంతో ఆయా ఖాళీలను భర్తీ చేసేందుకు ఈ విధమైన నిర్ణయం తీసుకున్నారనే చర్చ నడుస్తోంది. ఇదిలా ఉంటే విద్యాశాఖ విడుదల చేసిన జాబితాలో 70 మంది అసలు బదిలీలకే దరఖాస్తు చేయలేదు. అయినా ఇప్పుడు బదిలీపై పిఎస్ హెచ్‌ఎంగా వెళ్లాలని ఒత్తిళ్లు వస్తున్నట్లు తెలిసింది. మొదట విడుదల చేసిన నిబంధనల ప్రకారం స్కూల్ అసిస్టెంట్లు అదే పోస్టుకు బదిలీ కావటం లేదా, పిఎస్‌హెచ్‌ఎంగా వెళ్లేందుకు అవకాశం ఉంది. ఇప్పుడు జాబితాలో ఉన్న ఉపాధ్యాయులకు మరో ప్రత్యామ్నాయం కూడా లేదు. ఈ నిర్ణయంపై ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నుండి పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే ఆందోళన చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలిసింది.

## విద్యుత్ స్మార్ట్‌మీటర్ల పేరుతో ప్రజలపై భారాలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం తీసుకువచ్చిన ఆస్థి ఆధారిత ఇంటి పన్నుల విధానాన్ని వ్యతిరేకించిన టిడిపి కూటమి ప్రభుత్వం ఆ విధానాన్ని రద్దు చేయకుండా అమలు చేస్తూ అమరింతగా పన్నులు భారాలు మోపుతోందన్నారు. కొత్తగా రీఅసెస్మెంట్ పేరుతో మరో 20శాతం ఇంటి పన్ను పెంపుదలకు రాష్ట్ర ప్రభుత్వం పూనుకుందని విమర్శించారు. ప్రజలపై భారాలు మోపే ఈవిధానాలకు వ్యతిరేకంగా ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలన్నారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాశం రామారావు, ఎన్.భావన్నారాయణ, కె.నళినీకాంత్, ఎం.రవి, బి.వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు వి.జవహర్‌లాల్, జె.వి.రాఘవులు, ఎస్.ఎస్.చెంగయ్య, కె.అజయ్ కుమార్, డి.లక్ష్మీనారాయణ, ఎమ్.ఎ.చిష్టీ, ఎల్.అరుణ, యు.దుర్గారావు పాల్గొన్నారు.

## మొక్కుబడిగా జెడ్పీ స్థాయి సంఘం సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

వనరులు, వ్యవసాయం, ఆరోగ్య పరిరక్షణ తదితర అంశాల గురించి అధికారులను జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా అడిగి తెలుసుకున్నారు. కాకుమానులో బాలికల హాస్టల్‌కు ప్రహరీ లేదని, దానివల్ల చాలా ఇబ్బందులు వస్తున్నాయని సమావేశం దృష్టికి తెచ్చారు. జిల్లాలో కరోనా కేసులు గురించి జెడ్పీ ఛైర్ పర్సన్ అధికారులను అడిగి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సూచించారు. అయితే అధికారులు ప్రోటోకాల్ నిబంధనలు పాటించడం లేదని జెడ్‌పిటిసిలు జెడ్పీ ఛైర్‌పర్సన్ దృష్టికి తీసుకురాగా దానిని పరిష్కరిస్తామన్నారు. వివిధ పనులకు సంబంధించి నిధుల విడుదలపై చర్చించారు. 6వ స్థాయి సంఘ సమావేశానికి వైస్ ఛైర్‌పర్సన్ బత్తుల అనురాధ అధ్యక్షత వహించి సంక్షేమ శాఖల కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు. వట్టిచెరుకూరు బీసీ హాస్టల్ విద్యార్థి చెరువులో పడి చనిపోయి దాదాపు మూడు నెలలు కావస్తున్నా దీనిమీద ఏమి చర్యలు తీసుకున్నారని సభ్యుడు అడిగిన ప్రశ్నకు బీసీ వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్‌ను ప్రభుత్వం సస్పెండ్ చేసిందని బీసీ సంక్షేమ అధికారి తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ జ్యోతిబసు, డిప్యూటీ సీఈఓ కృష్ణ, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

## ఫీవర్ ఫియర్

(మొదటి పేజీ తరువాయి)

యాంత్రాలను వినియోగంలోకి తేవకపోవడంతో ప్రజలపై దోమల దాడి తీవ్రమైంది. పంచాయతీ పాలవకర్గాలు ఇప్పటికైనా స్పందించాలని, డ్రెయినేజీ వ్యవస్థతోపాటు దోమల నియంత్రణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు

**జ్వర పీడితులు ఎక్కువగా వస్తున్నారు : డాక్టర్ ప్రవీణ్, సూపరింటెండెంట్, ప్రత్తిపాడు ఆరోగ్య కేంద్రం**

ఆస్పత్రికి ఎక్కువగా వైరల్ ఫీవర్ కేసులు వస్తున్నాయి. రహదార్లపై మురుగునీరు నిలవడడం, లార్వా వ్యాపించి దోమల ఉధృతి ఎక్కువవడంతో దోమకాలు వల్ల ఎక్కువ మంది జ్వరాల బారిన పడుతున్నారు. కోవిడ్ కేసుల నేపథ్యంలో ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలి. గొంతు నొప్పి, ముక్కు దిబ్బడ లాంటి అనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి.

## విద్యార్థులు క్రీడాస్ఫూర్తిని కలిగి ఉండాలి

ప్రజాశక్తి-గుంటూరు

క్రీడల్లో గెలుపోటములు సహజమని ప్రతి ఒక్కరూ క్రీడాస్ఫూర్తిని కలిగి ఉండాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. శనివారం గుంటూరు నగర పాలక సంస్థ ఎన్టీఆర్ మునిసిపల్ క్రీడాప్రాంగణం, స్విమ్మింగ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మర్ క్యాంపు ముగింపు కార్యక్రమంలో నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవితో కలిసి పాల్గొని సమ్మర్ క్యాంప్‌లో పాల్గొన్న చిన్నారులకు ప్రశంసాపత్రాలు, మెడల్స్ అందచేశారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన సమ్మర్ క్యాంపులో 802 మంది చిన్నారులు వివిధ క్రీడాంశాలలో నెలరోజుల పాటు శిక్షణ తీసుకున్నారని తెలిపారు. వీరిలో ఎక్కువగా స్విమ్మింగ్,స్కేటింగ్, బాస్కెట్‌బాల్ క్రీడలలో పాల్గొన్నారని, వారిని ప్రోత్సహించిన తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలియచేశారు. రానున్న కాలంలో ఎక్కువమంది చిన్నారులు క్రీడల్లో పాల్గొనేలా స్టేడియంను అభివృద్ధి చేస్తామని చెప్పారు. కమిషనర్ మాట్లాడుతూ స్టేడియంలో జరుగుతున్న సుమ్మర్ క్యాంపునకు విశేష స్పందన ఉంటుందని, రానున్న కాలంలో మరిన్ని అధునాతన వసతులతో స్టేడియంను అభివద్ధి చేస్తామన్నారు. స్టేడియంలో ఇప్పటికే పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, మరిన్ని మౌలిక వసతులు కల్పించి పిల్లల ఆటల కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. పిల్లలు ఆటల్లో ఆసక్తిగా పాల్గొనటం తోపాటు చదువుల్లో కూడా ప్రతిభ చూపాలన్నారు. ఎమ్మెల్యే గళ్లా మాధవి మాట్లాడతూ స్టేడియంలో మెరుగైన వసతులు కల్పించుట ద్వారా వచ్చే ఏడాది ఎక్కువమంది చిన్నారులు పాల్గొన టానికి జియంసి చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను కోరారు. కార్యక్రమంలో డిప్యుటీ మేయర్ షేక్ సజీలా, డిప్యుటీ కమిషనర్ డి శ్రీనివాసరావు, కార్పొరేటర్ ఈరంటి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకం తగ్గించటానికి అందరూ కృషి చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని (జూన్ 6) పురస్కరించుకొని ప్రజల్లో అవగాహన కల్పించటానికి శనివారం గుంటూరు రైల్వే స్టేషన్‌లో వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజనల్ రైల్వే మేనేజర్ సుధేష్నాసేన్ మాట్లాడుతూ పర్యావరణ అనుకూల అలవాట్ల ఆవశ్యకత గురించి వివరించారు. పర్యావరణాన్ని, వ్యక్తి ఆరోగ్యాన్ని కాపాడే జీవనశైలిని అనుసరించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజల్లో అవగాహన కల్పించటానికి నుక్కడ్ నాటకం ప్రదర్శించారు. 1వ నంబర్ ప్లాట్‌ఫామ్‌లో విద్యార్థులు ఫ్లాష్‌మాబ్ నిర్వహించారు. 'టిక్ టిక్ ప్లాస్టిక్" అనే పర్యావరణ నేపథ్య పాటకు అనుగుణంగా నత్యం చేస్తూ, పిల్లలు ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణంపై కలిగే దుష్ప్రభావాలను ఎత్తిచూపే శక్తివంతమైన సందేశాన్ని అందించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌లను నివారించాలని, క్లాత్ బ్యాగ్‌ల వంటి స్థిరమైన ప్రత్యామ్నాయాలను అనుసరించాలని కోరారు. ప్లాస్టిక్‌కు బదులు ప్రత్యామ్నాయ వస్తువులు వినియోగిస్తామని ప్రయాణికులతో ప్రతిజ్ఞ చేయించారు. రైల్వే సిబ్బంది ప్రయాణీకులకు క్లాత్ బ్యాగులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎడిఆర్‌ఎం కె.సైమన్, అధికారులు డి.మనోహర్‌రెడ్డి, జెవి.అనూష, రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.


यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

**అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)**
**(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)**

**ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: ఋణగ్రహీతలు: 1) మెస్సర్స్ సాయి మాధవ పౌల్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్,** రిజిస్టర్డ్ ఆఫీస్: ఫ్లాట్ నెం. ఎస్.1, శ్రీ లక్ష్మి అపార్ట్‌మెంట్స్, 6వ లేన్, బృందావన్ గార్డెన్స్, గుంటూరు, ఏపి-522006. **1.(ఏ) మెస్సర్స్ సాయి మాధవ పౌల్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్,** డి.నెం. 581/1, 2, 3, 4 & 5 కొచ్చెర్ల గ్రామం, ఏపూరు మండలం, పల్నాడు జిల్లా, ఏపి. **1.(బి) శ్రీ పరుచూరి మాధవ రావు,** తండ్రి: గోపాల కృష్ణయ్య (మేనేజింగ్ డైరెక్టర్), డి.నెం. 1-176, చిన్నకొండ్రుపాడు గ్రామం, నడింపాలెం, ప్రత్తిపాడు మండలం, గుంటూరు జిల్లా, ఏపి-522019. **1.(సి) శ్రీమతి పరుచూరి నాగ రాజ కుమారి,** భర్త: మాధవ రావు (డైరెక్టర్), డి.నెం. 1-176, చిన్నకొండ్రుపాడు గ్రామం, నడింపాలెం, ప్రత్తిపాడు మండలం, గుంటూరు జిల్లా, ఏపి-522019. **సహ-ఋణగ్రహీతలు/హామీదారులు: 2 (ఏ) శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ,** తండ్రి: మాధవ రావు, ఫ్లాట్ నెం. ఎస్1, శ్రీ లక్ష్మి అపార్ట్‌మెంట్స్, 6వ లేన్, బృందావన్ గార్డెన్స్, గుంటూరు, ఏపి-522006. **2(బి) శ్రీమతి పరుచూరి వెంకట శ్రీ లక్ష్మి,** భర్త: సునీల్ కృష్ణ, ఫ్లాట్ నెం. ఎస్1, శ్రీ లక్ష్మి అపార్ట్‌మెంట్స్, 6వ లేన్, బృందావన్ గార్డెన్స్, గుంటూరు, ఏపి-522006.

**విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి మెస్సర్స్ సాయి మాధవ పౌల్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ కి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.**

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.03-11-2022** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.23-04-2025** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170)** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఈ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఈ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఈ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 03-11-2022** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

**షెడ్యూల్ ఆస్తి**

తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు దిగువ వివరించబడ్డాయి:

**ఐటమ్ నెం.1:** ఏపి, పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, వినుకొండ సబ్‌జిల్లా, ఏపూరు మండలం, కొచ్చెర్ల గ్రామం మరియు గ్రామ పంచాయితీలోని అడంగల్, ఆన్‌లైన్-1బి, ఎకరా 16.15 సెంట్లలో పౌల్ట్రీ షెడ్లు మరియు ఇతర నిర్మాణాలు డి.నెం.లు. 581/1 (ఎకరా 11.72 సెంట్లు) & 581/2 (ఎకరా 4.43 సెంట్లు) మెస్సర్స్ సాయి మాధవ పౌల్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో, గుంటూరు దానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ డైరెక్టర్, శ్రీ పరుచూరి మాధవరావు, తండ్రి: గోపాల కృష్ణయ్య, డి.నెం.1-176, చిన్నకొండ్రుపాడు గ్రామం, ప్రత్తిపాడు మండలం, గుంటూరు జిల్లా. హద్దులు: **తూర్పు:** బద్దుల బాల కోటయ్య, ఏడుకొండలు తదితరుల భూమి. **పడమర:** తుమ్మల శ్రీనివాసరావు గారి భూమి, **ఉత్తరం:** రావూరి మన్నెయ్య, మునుగోటి శ్రీనివాసరావు గార్ల భూమి, **దక్షిణం:** తూమాటి వీరాంజనేయులు, రాయని వెంకాయమ్మ తదితరుల భూమి (రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 3751/2017, తేది: 06.07.2017).

**ఐటమ్ నెం.2:** ఏపి, పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, వినుకొండ సబ్‌జిల్లా, ఏపూరు మండలం, కొచ్చెర్ల గ్రామం మరియు గ్రామ పంచాయితీలోని అడంగల్, ఆన్‌లైన్-1బి, ఎకరా 7.88 సెంట్లలో పౌల్ట్రీ షెడ్లు మరియు ఇతర నిర్మాణాలు డి.నెం. 581/2, మెస్సర్స్ సాయి మాధవ పౌల్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో, గుంటూరు దానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ డైరెక్టర్, శ్రీ పరుచూరి మాధవరావు, తండ్రి: గోపాల కృష్ణయ్య, డి.నెం. 1-176, చిన్నకొండ్రుపాడు గ్రామం, ప్రత్తిపాడు మండలం, గుంటూరు జిల్లా హద్దులు: **తూర్పు:** సాయి మాధవ పౌల్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ భూమి, **పడమర:** డొంక, **ఉత్తరం:** రావూరి మన్నెయ్య, మునుగోటి శ్రీనివాస రావు గార్ల భూమి, **దక్షిణం:** తూమాటి సత్యనారాయణ, తడపనేని సుబ్బారావు గార్ల భూమి. (రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 4997/2017, తేది: 10.08.2017).

**తేది: 29-05-2025** — **అధీకృత అధికారి**
**ప్రదేశము: విజయవాడ** — **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**



यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

**అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)**
**(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)**

**ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: ఋణగ్రహీతలు: 1ఎ) మెస్సర్స్ వెంకటప్పయ్య కాటన్ ట్రేడర్స్,** డి.నెం. 9-351, పుల్లడిగుంట గ్రామం, వట్టిచెరుకూరు మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. **1బి) శ్రీ. గుంటుపల్లి చంద్రశేఖర్ (మేనేజింగ్ పార్టనర్),** తండ్రి: హనుమంత రావు, ఫ్లాట్ నెం. 27, డి.నెం. 4-5-32/57, కమలేష్ ఎస్టేట్ అపార్ట్మెంట్, 1వ లైన్, విద్యా నగర్, లిటిల్ ఫ్లవర్ స్కూల్ దగ్గర, గుంటూరు, ఆంధ్రప్రదేశ్. **1సి) శ్రీమతి గుంటుపల్లి అనుషా (పార్టనర్),** భర్త: చంద్రశేఖర్, ఫ్లాట్ నెం. 27, డి.నెం. 4-5-32/57, కమలేష్ ఎస్టేట్ అపార్ట్మెంట్, 1వ లైన్, విద్యా నగర్, లిటిల్ ఫ్లవర్ స్కూల్ దగ్గర, గుంటూరు, ఆంధ్రప్రదేశ్. **2ఎ) మెస్సర్స్ హన్సిని కాటన్ జిన్నింగ్ మిల్,** డి.నెం. 4-22-36/1, 1వ లైన్, గౌతమ్ నగర్, కొరిటెపాడు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్. **2బి) శ్రీ గుంటుపల్లి చంద్రశేఖర్ (ప్రొప్రయిటర్),** తండ్రి: హనుమంత రావు, ఫ్లాట్ నెం. 27, డి.నెం. 4-5-32/57, కమలేష్ ఎస్టేట్ అపార్ట్మెంట్, 1వ లైన్, విద్యా నగర్, లిటిల్ ఫ్లవర్ స్కూల్ దగ్గర, గుంటూరు, ఆంధ్రప్రదేశ్. **హామీదారులు: 3ఎ) శ్రీ గుంటుపల్లి చంద్రశేఖర్ (మేనేజింగ్ పార్టనర్),** తండ్రి: హనుమంత రావు, ఫ్లాట్ నెం. 27, డి.నెం. 4-5-32/57, కమలేష్ ఎస్టేట్ అపార్ట్మెంట్, 1వ లైన్, విద్యా నగర్, లిటిల్ ఫ్లవర్ స్కూల్ దగ్గర, గుంటూరు, ఆంధ్రప్రదేశ్. **3బి) శ్రీమతి గుంటుపల్లి అనుషా (పార్టనర్),** భర్త: చంద్రశేఖర్, ఫ్లాట్ నెం. 27, డి.నెం. 4-5-32/57, కమలేష్ ఎస్టేట్ అపార్ట్మెంట్, 1వ లైన్, విద్యా నగర్, లిటిల్ ఫ్లవర్ స్కూల్ దగ్గర, గుంటూరు, ఆంధ్రప్రదేశ్. **3సి) శ్రీ గుంటుపల్లి హనుమంత రావు,** తండ్రి: వెంకటప్పయ్య, డి.నెం. 9-351, పుల్లడిగుంట గ్రామం, వట్టిచెరుకూరు మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్.

**విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి మెస్సర్స్ వెంకటప్పయ్య కాటన్ ట్రేడర్స్ & మెస్సర్స్ హన్సిని కాటన్ జిన్నింగ్ మిల్ కి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.**

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.15-04-2021** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.25-06-2021** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170)** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఈ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఈ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 15-04-2021** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

**షెడ్యూల్ ఆస్తి**

తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు దిగువ వివరించబడ్డాయి:

ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా, వట్టిచెరుకూరు మండలం, కొర్నెపాడు గ్రామంలోని ఆర్ఎస్ నెం. 263లో ఎకరా 5.96 సెంట్లు, ఆర్ఎస్ నెం. 262/1లో ఎకరా 0.74 సెంట్లతో కలిపి మొత్తం ఎకరా 6.70 సెంట్ల వ్యవసాయేతర గ్రామీణ నివాస మరియు పారిశ్రామిక భూమి, శ్రీ గుంటుపల్లి చంద్రశేఖర్, తండ్రి: హనుమంత రావు గారి పేరున కలదు. (గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ నెం. 2552/2009, తేది: 10.08.2009 మరియు రిజిస్టర్డ్ ఎక్స్చేంజ్ డీడ్ వైడ్ డాక్యుమెంట్ నెం. 5003/2012, తేది: 20.10.2012) కు **హద్దులు: మళ్ళీ పడమర:** గుంటుపల్లి మారుతి శ్రీనివాసరావు గారికి చెందిన భూమి (రిజిస్టర్డ్ ఎక్స్చేంజ్ డీడ్ వైడ్ డాక్యుమెంట్ నెం. 5003/2012, తేది: 20.10.2012లోని ఏ షెడ్యూల్ ఆస్తి). **మళ్ళీ ఉత్తరం:** గుంటుపల్లి చంద్రశేఖర్ గారికి చెందిన భూమి (రిజిస్టర్డ్ ఎక్స్చేంజ్ డీడ్ వైడ్ డాక్యుమెంట్ నెం. 5003/2012, తేది: 20.10.2012లోని బి షెడ్యూల్ ఆస్తి). పైన పేర్కొన్న హద్దుల లోపల ఎకరా 6.70 సెంట్ల విస్తీర్ణంలో మెట్ట భూమి ఉంది. దీనికి మరోసారి హద్దులు: **ఉత్తరం:** గుంటుపల్లి మారుతి శ్రీనివాసరావు గారికి చెందిన భూమి, **దక్షిణం:** ముత్తినేని సురయ్యా గారికి చెందిన భూమి, **పడమర:** మన్నవ కృష్ణమూర్తి గారికి చెందిన భూమి, **తూర్పు:** కాటా వెంకట రామయ్య గారికి చెందిన భూమి.

**తేది: 29-05-2025** — **అధీకృత అధికారి**
**ప్రదేశము: విజయవాడ** — **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

## దళిత యువకులపై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి

**ప్రజాశక్తి-పల్నాడు జిల్లా**

తెనాలిలో దళిత యువకులపై పోలీసులు జరిపిన దాడిని దళిత బహుజన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది డాక్టర్ గోదా రమేష్ కుమార్ ఖండించారు. శని వారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో రమేష్ కుమార్ మాట్లాడుతూ ప్రజా స్వా మ్యంలో పౌరులు తప్పు చేస్తే చట్ట ప్రకారం శిక్షించే విధంగా పోలీసులు కృషి చేయా లని కానీ అందుకు విరుద్ధంగా చట్టాన్ని చేతిలోకి తీసుకొని యువకులపై నడిరోడ్డులో దాడి చేయ డం దుర్మార్గమన్నారు. ఘటనకు పాల్పడిన పోలీ సులను శిక్షపడేలా హైకోరులో కేసు ఫైల్ చేయ నున్నట్లు తెలిపారు. ఇటువంటి ఘటనలు పునరా వృతం కాకుండా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టా లన్నారు. కొండయ్య, సామ్యూల్ పాల్గొన్నారు.

## బార్‌లో ఘర్షణ - యువకుడు మృతి

**ప్రజాశక్తి - మంగళగిరి**

మద్యం మత్తులో బార్ అండ్ రెస్టారెంట్‌లో యువకుల మధ్య జరిగిన ఘర్షణ ఓ నిండు ప్రాణాన్ని బలి తీసుకుంది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం..మంగళగిరి ఆటోనగర్ లోని ఓ బార్ అండ్ రెస్టారెంట్‌లో శుక్రవారం రాత్రి చిన కాకాని, పార్క్ రోడ్డుకు చెందిన పలువురు యువకులు మద్యం సేవిస్తున్నారు. ఈ క్రమంలో పార్క్ రోడ్డుకు చెందిన యువకుడి కాలును చిన కాకానికి చెందిన యువకుడు తొక్కటంతో వివా దం రేగింది. చూసుకొని నడవాలని కాలు తొక్కటం ఏమిటని సదరు యువకుడు ప్రశ్నించడంతో ప్రత్యర్థులు దాడికి దిగారు. బార్‌షాపులోని ఓ వ్యక్తి కలగజేసుకుని అడ్డుకోగా సదరు వ్యక్తి పైన దాడి చేశారు. అద్దాలు పగుల గొట్టి బార్ ఫర్నిచర్‌ను ధ్వం సం చేశారు. బార్‌లో పని చేసే సిబ్బంది, చిన కాకానికి చెందిన యువకుల మధ్య తీవ్ర ఘర్షణ కొట్లాట చోటుచేసుకున్నాయి. ఈ క్రమంలో పుల్లగూర రవిచంద్ర అనే యువకుడు అద్దంపై బలంగా తన్నటంతో చేతికి గాయమై తీవ్రంగా రక్తస్రావమైంది. ఆసుపత్రికి తరలించే లోపు రవిచంద్ర మృతి చెందాడు. పార్క్ రోడ్డుకు చెందిన ప్రసాద్ అనే యువకుడికి గాయాలయ్యాయి. మంగళగిరి పట్టణ సీఐడి వినోద్‌కుమార్ దర్యాప్తు చేస్తున్నారు. ఎస్సై నాయక్ ఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరిం చారు. ఇదిలా ఉండగా పుల్లకూర రవిచంద్ర మృతికిబార్ సిబ్బంది కారణమని దౌర్జన్యంగా దాడికి పాల్పడ్డారని చినకాకా నికి చెందిన యువకులు ఆరోపించారు. ఈ కేసులో అసలు వాస్తవాలు పూర్తి స్థాయిలో వెలుగులోకి రావాల్సి ఉంది.

## ఆధునిక విద్యపై ఉపాధ్యాయులకు అవగాహన తరగతులు

**ప్రజాశక్తి - తెనాలిరూరల్**

ప్రస్తుత సమాజంలో వేగంగా మారుతున్న విద్యా విధానాలకు అనుగుణంగా ఉపాధ్యాయులు తమ బోధనా పద్ధతులను మెరుగుపరచు కోవాల్సిన ఆవశ్యకత ఉందని పలువురు వక్తలు అన్నారు. స్థానిక చెంచుపేటలోని నెహ్రూ నికేతన్ లిటిల్ వండర్స్ పాఠశాలలు మేనేజింగ్ డైరెక్టర్ మురళీకాంత్ వి దాసరి పర్యవేక్షణలో శనివారం ఆధునిక విద్యపై ఉపాధ్యాయులకు అవగాహన తరగతులు ప్రారంభించారు. నూతన బోధన పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానం, పాఠ్యాంశబోధనలో ట్యాబులు, కంప్యూటర్లు స్మార్ట్ ఫోన్లు, డిజిటల్ తరగతుల నిర్వహణ ఇత్యాది అంశాలపై పలువురు వ్యక్తులు మాట్లాడారు. మెరుగైన పద్ధతుల్లో విద్యా బోధన ఎలాచేయాలి అనే అంశాలను నిపుణులు సవివరంగా తెలియజేశారు. ఇటువంటి అవగాహన తరగతులు వల్ల ఉపాధ్యాయులు తమ విద్యార్థులను భవిష్యత్తు సవాళ్లకు సన్నద్ధం చేయడానికి అవసరమైన నైపుణ్యాలను అధిగమించగలుగుతామని మేరేజింగ్ డైరెక్టర్ మురళీకాంత్ అన్నారు. ఈ తరగతులను లీడ్ స్కూలుకు చెందిన అకాడెమిక్ అడ్వైజర్లు షేక్ అబ్దుల్ రజాక్, బివి సుధాకర్ నిర్వహించారు.

**CHANGE OF NAME**

I, CHIRRA LAKSHMI PRATYUSHA REDDY D/o LAKSHMI NARAYANA REDDY, R/o Door No.4-2, Manu konda varipalem Village, Chilakaluri pet Mandal, Palnadu Dist., Andhra Pradesh, have changed my name to **GANTA PRATYUSHA** for all future purposes.

**బహిరంగ ప్రకటన**

గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం, చిర్రావూరు గ్రామం, డోర్ నెం 2-196 నివాసి అయిన కుర్రా సాంబ శివ రావు గారి కుమారుడు అయిన కుర్రా భాస్కర రావు గారి ద్వార సంజాయిషి పొందిన పిమ్మట యావన్మందికి తెలియజేయునది ఏమనగా

నా క్లయింట్ అయిన **కుర్రా భాస్కర రావు గారికి 1) అవ్వారు విజయ కుమారి 2) అవ్వారు మహేష్ బాబు 3) కొల్లి గీతా దేవి 4) అవ్వారు విఘ్నేశ్వరి 5) అవ్వారు లవ కుమార్ 6) అవ్వారు మురళీ కృష్ణ 7) అవ్వారు అన్నపూర్ణ 8) అవ్వారు యుగంధర్ మైనర్ అయినందున మునగాల వాసు దేవరావు** గార్లు కలిసి ఏకస్తులై ది.28-12-2022 తేదిన S.R.O. మంగళగిరి నందు ఒక విక్రయ దస్తావేజు రిజిస్టర్ చేసినారు. సదరు విక్రయ దస్తావేజు రిజిస్టర్ నెం 18387/2022 తేది. 28-12-2022 న రిజిస్టర్ కాబడినది.

నా క్లయింట్ యొక్క ఒక విక్రయ దస్తావేజు రిజిస్టర్ కాబడిన ఆస్థి నకు సర్వే నెం 208/1B1A లో చ.గ 272.37 లు సంక్రమించి తదాది నుండి నేటి వరకు సదరు స్థిరాస్తిని నా క్లయింట్ యొక్క సర్వసంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములలో నిర్వివాదముగా అనుభవిం చుచున్నాడు. సదరు స్థలములో రేకుల షెడ్డు నిర్మించి నారు. సదరు షెడ్డు కి ఇంటి పన్ను పేరు మార్పు కొరకు అప్లై చేసుకొనుటకుగాను శ్రీమంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్, కమిషనర్ వారికీ అర్జీ దాఖలు చేసియున్నారు. సదరు షెడ్డు కి గల పాత ఇంటి పన్ను నెం. **1023008682 గా కలదు. ప్రస్తుతం పన్నులో వున్న పేరు అవ్వారు సూర్యనారాయణ,** సదరు పేరు తీసివేసి కొత్తగా నా క్లయింట్ యొక్క ఇంటి పన్ను పేరు మార్చుకొనుటకు గాను కార్పొరేషన్ వారు డెత్ సర్టిఫికేట్, వారి వారి ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికెట్స్ అడిగియున్నారు. లేనిచో పేపర్ ప్రకటన వేయమన్న కారణంగా ఈ బహిరంగ ప్రకటన వేయుచున్నాము.

నా క్లయింట్ అయిన **కుర్రా భాస్కర రావు** స్వాధీన పరచుకొని సమస్త హక్కులతో అనుభవించుచున్న గుంటూరు డి. మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, మంగళగిరి సబ్ డి. యిలాకా, మంగళగిరి రెవెన్యూ గ్రామం తాలూకు డి.నెం. 208/1B1A రు లో చ.గ. 272.37 లు మింజుమలే మరియు మంగళగిరి మున్సిపల్ డోరునెం.5-504/4రుగా గల ప్రస్తుత స్థిరాస్తి షెడ్డుకు యీ హద్దుల మధ్య చ.గ. 67.54 లు లేక చ.మీ. 56.47ర్లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్తలమున్నూ, వెరశి 1,2 అయిటముల మొత్తము చ.గ. 272.37 లు లేక చ.మీ. 227.72 ర్లు మాత్రమే ఈ ఆస్థి గురించి ఎవరికైన ఏ విధమైన క్లెయిమ్లు గాని, అభ్యంతరములు వగైరాలు గాని, వున్న యెడల ఈ ప్రకటన వెలువడిన 7 రోజుల లోగ శ్రీ మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ వారికి గాని, మరియు ఈ క్రింది అడ్రస్ కు లికిత పుర్వంగా తెలియజేయవలసిందిగా కోరటమైనది. గడువు లోపల ఎటువంటి అభ్యంతరాలు రాని యెడల షెడ్యూల్ ఆస్థి నిష్కేచి ఆస్తిగా భావించి నా క్లయింట్ కుర్రా భాస్కర రావు నకు అను నా క్లయింట్ యొక్క పేరును మున్సిపల్ కార్పొరేషన్ ఇంటి పన్ను రికార్డ్స్ నమోదు చేయబడును అని ఇందుమూలంగా తెలియజేయుట మైనది.

మంగళగిరి,
తారీఖు :31-05-2025

**బుల్లా రమేష్ బాబు, B.A., L.L.B**
**బుల్లా చందు, B.Tech, B.L.**
**అడ్వకేట్ & నోటరి,**
**గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్**
**డోర్ నెం:5-517, రాజీవ్ సెంటర్,**
**మంగళగిరి, గుంటూరు జిల్లా,**
**సెల్ : 9394076578**

## నేడు పోలీస్ కానిస్టేబుల్ చివరి పరీక్ష

**ప్రజాశక్తి- చేబ్రోలు**

ఏపీ పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగంలో చివరి పరీక్ష జరుగుతున్నందున పరీక్ష కేంద్రా లలో ఏర్పాటను తెనాలి డిఎస్పి బి.జనార్ధన రావు, చేబ్రోలు ఎస్ఐ వెంకట కృష్ణ పరిశీలిం చారు. జనార్ధనరావు మాట్లా డుతూ పోలీస్ కానిస్టేబుల్ చివరి పరీక్ష కు సుమారు 1500 మంది అభ్యర్థులు హాజరవు తున్నారని అన్నా రు. ఉదయం 7.00 గంటల నుండి సాయం త్రం 5.00 గంటలవరకు పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ (144 ఐపీసీ) అమలు అవుతుందని, తెలిపారు. అభ్యర్థులకు ఏదైనా సమస్య వస్తే చేబ్రోలు ఎసై 8688831384 మరియు పోలీస్ స్టేషన్ నెం.08644 -254233 నెంబర్‌కి కాల్ చేయాలని తెలియజేసారు.

**వేలం ప్రకటన**

**IN THE COURT OF THE IV ADDL. SENIOR CIVIL JUDGE: GUNTUR**

**EP. No.30 / 2023 IN ABR/CF/No.489 / 2019**

**Between:**
M/s. Margadarsi Chit Fund Pvt. Ltd Ameerpeta Branch, Hyderabad. ... DHR
AND
Mr.K.V.Krishna Chaitanya & Others ... JDR's

**JDR-5:**Mr.K.S.Vasantha Rao, S/o.K. Ragha Vaiah, H.No:15-11-100, 2nd lane, Raghava Nagar, Guntur.

Property belonging to JDRr No: 5 Mr.Kandimala Sitavasanta Rao, S/o.K.Raghavaiah, Guntur. Property Auction will be held on **16-06-2025** at **10:30a.m** before the above Hon'ble Court. The Bidders are here by inform to take all further details of the Auction from the Counsel of Decree Holder below the address.

**SCHEDULE-A:** All that Residencial open land in survey no:587/1, admeasuring 1027 Sq. Yards., or 858.67 Sq.mts out of 0.44 Cents, total to an extent of Ac. 7-50 Cents situated at Nallapadu village and G.P. Nallapadu, Guntur District and bounded by:**North:**25 Ft. Wide Road, **South:** Land of Mr. M. Subba Reddy, **East:** Land of Mr.M Pedamalla Reddy, **West:**Land of Mr. M.Subba Reddy.

**SCHEDULE-B :**All that Residencial Open Land in Survey No:587/1, admeasuring 809 Sq. Yards. or 676.40 Sq.mts out of 0.44 Cents, total to an extent of Ac.7-50 Cents situated at Nallapadu village and G.P. Nallapadu, Guntur District and bounded by: **North:** Land of Mr. A Satyanarayana Reddy, **South:** 25 Ft. Wide Road, **East:** Land of Mr.M Pedamalla Reddy, **West:**Land of Mr. M. Subba Reddy. With in the above boundaries which is Undivided and Unspecified share mentioned in B-Schedule property alongwith Car parking and all its opartunities therein.

**Auction Date: 16-06-2025**
**Further Hearing Date: 30-06-2025**
**DHR Value: 40,00,000/-**
**Amin Value: 80,90,000/-**
**Market Value: 72,81,000/-**

**D.S.K Kumari, K.Srinivas, K.Seetharamaiah**
Advocates for Decree Holder, 1/5 Brodipet, Guntur. Cell: 9603911172, 9848217711, 9885181858, 8008151777

## దృఢ సంకల్పం మీదైతే ప్రతిదీ సాధ్యమే : డాక్టర్ పి.ఆండ్రూ

**ప్రజాశక్తి - పెదకాకాని**

ఏదైనా సాధించాలి అనే దఢ సంకల్పం మీదైతే ప్రతిదీ సాధ్యమే అని ఆంధ్ర క్రిస్టియన్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ డాక్టర్ పి. అంద్రూఅన్నారు. శనివారం ఉదయం పెదకాకాని మండలం, వెనిగండ్ల గ్రామ శివారులోని కౌండిన్య ఐఏఎస్ అకాడమీ భవనంలో బ్యాంకు ఉద్యోగాలకు, ఆర్ఆర్ బిఎస్.ఎస్‌సి ఉద్యోగాలకు కౌండిన్య ఐఏఎస్ అకాడమీ నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ తరగతుల మూడవ బ్యాచ్ ప్రారంభోత్సవ సభకు కమర్షియల్ టాక్సెస్ విశ్రాంత కమిషనర్ వై. సత్య నారాయణ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ మాట్లాడుతూ ప్రణాళికాబద్ధంగా ,క్రమశిక్షణతో పోటీ పరీక్షలకు ప్రిపేర్ కావాల న్నారు. సభలో పాల్గొన్న కౌండిన్య ఐఏఎస్ అకాడమీ వ్యవస్థాపకులు చైర్మన్ డాక్టర్ ఈ.వీ.నారాయణ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి నిరుద్యోగులు ఉన్నత ఉద్యోగాలను సాధించాలనే ఏకైక లక్ష్యంతో ఈ ఉచిత శిక్షణా తరగతులు నిర్వహి స్తున్నామన్నారు. వై. సత్యనారాయణ మాట్లాడుతూ కౌండిన్య ఐఏఎస్ అకాడమీ ఏ పరీక్షలకు శిక్షణ తరగతులు నిర్వహించిన ప్రమాణ విషయంలో రాజీ ఉండ బోదన్నారు. ప్రముఖ వ్యక్తిత్వ వికాసండాక్టర్ ప్రత్యూష సుబ్బారావు మాట్లాడుతూ స్పష్టమైన లక్ష్యంతో కృషి చేసేవారే దేనినైనా సాధించ గలరన్నారు. సమావేశంలో ఈ కోటేశ్వరరావు ,ఈ అమర్నాథ్, సి హెచ్ ఎస్ నవీన్ ,కౌండిన్య ఐఏఎస్ అకాడమీ సభ్యులు వడ్డే గుంట సుబ్బారావు, పామర్తి సాంబశివరావు , వాకా రాంగోపాల్ గౌడ్ ,వీరంకి రంగారావు ,బొబ్బిళ్ళ వెంకటేశ్వరరావు, డాక్టర్ తాతాసాంబశివరావు ,డాక్టర్ టి సేవ కుమార్ ,నారగాని కృష్ణ, డాక్టర్ లక్ష్మీదేవి ఆహ్వానితులు పి. శ్రీనివాసరావు ,డాక్టర్ వి. సింగారావు ,పి.రామకష్ణ ,టి. ధనుంజయ రెడ్డి శిక్షణా తరగతులకు హాజరయ్యే అభ్యర్థులు పాల్గొన్నారు.

## చిట్టాపురం ఎంపీటీసీపై దాడి

**ప్రజాశక్తి-ఈపూరు**

ఇంటి ముందు కసువు ఊడ్చే విషయంపై చిన్నపాటి గొడవ కాస్తా కొట్లాటకు దారి తీసిన సంఘటన మండలంలోని గోపువారి పాలెంలో శనివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ఎంపీటీసీ (చిట్టాపురం) గోనుగుంట్ల నాగ లక్ష్మి ఉదయం ఇంటిముందు కసువు ఊడుస్తున్న సమయంలో ఆమె బావ గోను గుంట్ల పెద ఆంజనేయులుకు మధ్య గొడవ జరిగి కొట్లాటకు దారి తీసింది. గోనుగుంట్ల నాగలక్ష్మిపై గోనుగుంట్ల పెద ఆంజనేయులు, భార్య రమణమ్మ దాడి చేయగా అక్కడే ఉన్న నాగలక్ష్మి భర్త చిన ఆంజనేయులు, బావమరిది ముక్కపాటి కోటయ్య, భార్య రమాదేవి గోనుగుంట్ల పెద ఆంజనేయులుపై దాడి చేసి గాయ పరిచినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇరువురి ఫిర్యాదు మేరకు రెండు కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ ప్రోగ్రామ్

**ప్రజాశక్తి-చిలకలూరిపేట**

జూన్ ఒకటవ తేదీ ఉదయము 10గంటలకు గుంటూ రు ఏటుకూరి రోడ్డులోని వివాహ కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన కెరీర్స్ గైడెన్స్ ప్రోగ్రాంకు చిలకలూరిపేట నియోజ కవర్గ పరిధిలోని చిలకలూరిపేట పట్టణంలోనూ, చిలక లూరి పేట మండలం, నాదెండ్ల, యడ్లపాడు మండలంలో పదవ తరగతి ఉత్తీర్ణు లైన విద్యార్థులందరూ తప్పక హాజరై కెరీర్ గైడెన్స్ అవగాహన పెంపొం దించుకోవాలని శ్రీ కష్ణా యాదవ అఫిషి యల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసి యేషన్ గౌరవ అధ్యక్షులు గోరంట్ల నారాయణ యాదవ్, అధ్యక్షులు గోలి భాను ప్రకాష్ యాదవ్ తెలిపారు. స్థానిక సిఆర్‌క్లబ్ ఆవరణలో పోస్టర్ ఆవిష్క రిం చారు. సంస్థ కార్యదర్శి నర్రా నాగరాజుయాదవ్. ఆరాధ్యుల రామకృష్ణ యాదవ్. పోటు శ్రీనివాసరావు యాదవ్.కొమ్మన బోయిన రాంబాబు యాదవ్. బొంత నాగేశ్వరరావు యాదవ్ నర్రా హరికిరణ్ యాదవ్ పాల్గొన్నారు. విద్యార్థులు పదవ తరగతి మార్క్స్ మెమో జిరాక్స్ కాపీ ఆధార్ జిరాక్స్ కాపీ తీసుకెళ్లా లని కోరారు. వివరాలకు 9014650393, 9866013967, 98854250 34, 9398748233లను సంప్రదించాలన్నారు.

## పేద విద్యార్థికి స్ఫూర్తి ఫౌండేషన్ చేయూత

**ప్రజాశక్తి - మేడికొండూరు**

చదువు పట్ల ఆసక్తి ఉండి కష్టపడి చదువుకునే నిరుపేద విద్యార్థులకు స్ఫూర్తి ఫౌండేషన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని మేడికొండూరు మండలం సిరిపురం గ్రామానికి చెందిన స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి కడియాల శివప్రసాద్ అన్నారు. గ్రామానికి చెందిన డి.జగదీష్ పదవ తరగతిలో 559 మార్కులు సాధించి పాఠశాలలో ప్రథమంగా నిలిచాడు. ఉన్నత చదువులకు కుటుం బ ఆర్థిక పరిస్థితి అడ్డు రావడంతో స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి కడియాల శివప్రసాద్ ఈ విషయాన్ని పౌండేషన్ చైర్మన్ శ్రీవ్యాల్ కి తెలియపరిచాడు. శ్రీవ్యాల్ వెంటనే స్పందించి రూ 1.20 లక్షల చెక్కును ఫౌండేషన్ ప్రతినిధి శివప్రసాద్ చేత విద్యార్థికి శనివారం అందించారు. ఈ సందర్భంగా విద్యార్థి తల్లిదండ్రులు స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ వ్యాల్,శిరీష,ఫౌండేషన్ ప్రతినిధి శివప్రసాద్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## వ్యక్తి అదృశ్యంపై కేసు

**ప్రజాశక్తి - పెదకాకాని**

కనకయ్య

మండల పరిధిలోని వెనిగండ్ల గ్రామా నికి చెందిన కలుపు కూరి కనకయ్య 72 ఈనెల 23వ తేదీ నుండి మధ్యాహ్నం నుంచి కనిపించకుండా పోయాడు. బంధు వుల ఇళ్లలో సమాచారం కోసం ప్రయత్నం చేసినా ఫలితం లేక పోవడంతో కుమారుడు సాంబశివరావు శనివారం పెదకాకాని పోలీసులను ఆశ్ర యించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఈవోగా బాధ్యతలు స్వీకరించిన కోగంటి

**ప్రజాశక్తి - మంగళగిరి**

మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానమునకు నూతన ఈవోగా కోగంటి సునీల్ కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతములో కంఠంరజు కొండూరు లోని మహం కాళి అమ్మవారి ఆలయ ఈవోగా పనిచేశారు. బదిలీపై మంగళ గిరి వచ్చారు. ఇక్కడ ఈవోగా పనిచేసిన ఏ రామకోటిరెడ్డి పదవీ విరమణ చేయడం జరిగింది. ఈ మేరకు సునీల్ కుమార్ బాధ్య తలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ అందరి సహాయ సహకారాలతో దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

శంకుస్థాపన చేస్తున్న గ్రామ పెద్దలు

## శ్మశాన వాటికలో కపాల మోక్ష వేదిక

**ప్రజాశక్తి - ప్రత్తిపాడు**

ప్రత్తిపాడు మండల కేంద్రంలోని హిందూ శ్మశాన వాటిక లో కపాల మోక్ష వేదిక నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చా రు. ప్రత్తిపాడు గ్రామానికి చెందిన గుజ్జులా శ్రీనివాస్ రెడ్డి ఈ మధ్య అనారోగ్య కరణం వలన మరణించారు. అయితే ఆయన జ్ఞాపకా ర్థంగా కుటుంబ సభ్యులు గుంటూరులోని సురక్ష హాస్ప టల్ అదినేత డాక్టర్ ప్రగతి రెడ్డి కపాల మోక్ష వేదిక నిర్మాణానికి రూ. 10లక్షల ఆర్థిక సహాయం చేశారు. దశాబ్దాల కాలం శ్మశా నంలో కపాల మోక్ష వేదిక ఎండలకు, వర్షాలకు తడుస్తూ దహ న సంస్కారాలు చేయవలసి వస్తోంది. ఈ తరుణంలో సురక్ష హాస్పటల్ అదినేత డాక్టర్ ప్రగతి రెడ్డి ద్వారా కపాలమోక్షం ఏర్పాటు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## పొగాకు ఉత్పత్తుల నిర్మూలనకు కృషి

**ప్రజాశక్తి - తాడికొండ**

ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పొగాకు వాడకం ప్రభావం నుంచి విముక్తి పొంది ఆరోగ్యకరమైన భవి ష్యత్తుకు పొగాకు ఉత్పత్తులను నిర్మూలించేందుకు కృషి చేయా లని రీజినల్ హెల్త్ సెంటర్ డిప్యూటీ సిఎస్ డాక్టర్ నళిని దేవి అన్నారు. శనివారం నో టొబాకో డే సందర్భంగా రీజినల్ హెల్త్ సెంటర్ నుండి తాడికొండ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహిం చారు. పొగాకు వలన కలిగే దుష్ప్రభావాల గురించి వివరిం చారు. ఆమె మాట్లాడుతూ పొగాకు వాడకాన్ని మానేయడం వల్ల హృదయ సంబంధ వ్యాధులు, శ్వాసకోశ వ్యాధులు, వివిధ క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో డా శివ గోపాల్. అసిస్టెంట్ ప్రొఫెసర్ కమ్యూనిటీ మెడిసిన్, జిఎంసి డా రవీంద్ర,కమ్యూనిటీ మెడిసిన్ జిఎంసి. పిజి వైద్యులు ఇంటర్న్లు, ఆర్‌హెచ్‌సి ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎపిఆర్‌డిసి ప్రిన్సిపాల్‌గా నయీంబాను

**ప్రజాశక్తి - విజయపురిసౌత్**

ఆంధ్రప్రదేశ్ గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌గా డాక్టర్ ఎస్.నయీంబాను శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకూ పని చేసిన వైఎన్ఎస్ చౌదరి రిటైర్ అయ్యారు. నయీంబాను పొలిటికల్ సైన్స్ లెక్చరర్‌గా డిగ్రీ కాలేజీకి 2013లో ప్రమోషన్ ద్వారా వచ్చారు. ఆమెకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. కాలేజీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని నూతన ప్రిన్సిపల్ చెప్పారు.

## పచ్చిరొట్ట ఎరువులతో భూసారం

**ప్రజాశక్తి - దుర్గి**

పచ్చి రొట్ట విత్తనాల సాగుద్వారా పొలాన్ని సారవంతం చేసి అధిక దిగుబడులు పొందొచ్చని ఎంపిపి సునీత సాయిశంకర్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వ్యవసాయ అధికారి అమీర్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతుల సమవేశం శనివారం నిర్వహించారు. ఎంపిపి మాట్లాడుతూ పచ్చిరొట్ట విత్తనాలు వాడడం వల్ల భూమిలో చీడపీడలు తొలగిపోతాయని చెప్పారు. కావాల్సిన రైతులు రైతుసేవ కేంద్రం ద్వారా సబ్సీడీపై పొందొచ్చని అన్నారు. జీలుగా విత్తనాలు 10 కిలోలు రూ.1230 కాగా 50 శాతం సబ్సిడీతో రూ.615కు ఇస్తారని, జనుము 10 కిలోలు రూ.1090 కాగా 50 సబ్సిడీతో రూ.545కు, పిల్లిపెసర 5 కిలోలు రూ.1440 కాగా 50 శాతం సబ్సిడీతో రూ.720 ఇస్తారని వివరించారు. ఈ అంకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం పరువురు రైతులకు విత్తన బ్యాగులను అందించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శివప్రసాద్, ఈవోపీఆర్డి సత్యప్రసాద్, రమేష్, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదాలపై ఈశ్వర్ కాలేజీలో మాక్‌డ్రిల్

**ప్రజాశక్తి-నరసరావుపేట టౌన్**

అగ్ని ప్రమాదాలను నివారించేందుకు చేపట్టాల్సిన భద్రతా చర్యలపై అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో నరసరావుపేట మండలం కేసానుపల్లిలోని ఈశ్వర్ ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థులకు శనివారం అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా మాక్‌డ్రిల్ నిర్వహించారు. నరసరావుపేట అగ్నిమాపక శాఖ అధికారి ఎంవి సుబ్బారావుల మాట్లాడుతూ.. అగ్ని ప్రమాద హెచ్చరికకు ఎలా స్పందించాలి, భవనం ఖాళీ చేయడం, పొగతో నిండిన ప్రాంతాలను నిర్వహణ తదితర అంశాలను ప్రయోగాత్మకంగా వివరించారు. అగ్ని ప్రమాద సమయంలో అనుసరించాల్సిన తక్షణ చర్యలపై పలు సూచనలు చేశారు. ఫైర్ డ్రిల్‌లో భాగంగా విద్యార్థులు, సిబ్బందిని వెంటనే భవనాల నుంచి బయటకు తీసుకురావడం, భద్రతా మార్గాలను ఉపయోగించడం, మంటలను అదుపు చేసే ఫైర్ ఎక్స్‌టింగ్విషర్‌ల వినియోగ విధానాన్ని ప్రత్యక్షంగా ప్రదర్శించారు. అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు మంటలను ఆర్పడంపై పరిజ్ఞానంతో తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కరీం మోహిద్దీన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మస్తాన్ షరీఫ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షేక్. నజీమా, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.నాగమల్లేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ హెచ్.గంగాధరరావు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# హామీలను విస్మరించి కూటమి వెన్నుపోటు

- 4న వైసిపి ఆధ్వర్యంలో నిరసనలు - పోస్టర్ ఆవిష్కరణ
- ఏడాదిలో రూ.లక్షకోట్లు అప్పు చేశారని విమర్శ

**ప్రజాశక్తి-పల్నాడు జిల్లా**

సూపర్-6 హామీలను విస్మరించిన కూటమి ప్రభుత్వం ప్రజలకు వెన్నుపోటు పొడిచిందని, దీన్ని నిరసిస్తూ ఈనెల 4న నిర్వహించే వెన్నుపోటు దినోత్సవాన్ని జయప్రదం చేయాలని వైసిపి నరసరావుపేట పార్లమెంటు నియోజకవర్గం సమన్వయకర్త పూనూరి గౌతమ్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు లింగంగుంట్లలోని వైసిపి జిల్లా వైసిపి కార్యాలయంలో వాల్‌పోస్టర్లను మాజీ మంత్రి విడదల రజిని, మాజీ ఎమ్మెల్యేలు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కాసు మహేష్‌రెడ్డి, సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త గజ్జల సుధీర్ భార్గవరెడ్డితో కలిసి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఏడాది పాలనలోనే 50 మంది వైసిపి సానుభూతి

పరులను హత్య చేశారని, వందల మందిని జైళ్ల పాలు చేసి హింసించారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఏడాదిలో ఒక్కటి కూడా నెరవేర్చని ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 140కి పైగా హామీలిచ్చినా దేన్నీ అమలు చేయలేదన్నారు. మిర్చికి ధరలేక రైతులు అల్లాడుతున్నారని అన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని, రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ వైసిపి వారిపై కేసులు బనాయిస్తున్నారని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది రూ.లక్ష కోట్ల అప్పు చేశారన్నారు.

**ప్రజాశక్తి-పిడుగురాళ్ల**

అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను వెన్నుపోటు పొడిచిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజును వెన్నుపోటు దినంగా నిర్వహిస్తున్నామని వైసిపి మండల అధ్యక్షుడు చింతా సుబ్బారెడ్డి అన్నారు. పట్టణంలోని వైసిపి కార్యాలయంలో శనివారం విలేకర్లతో మాట్లాడారు. నాలుగో తేదీన వైసిపి నిర్వహించే కార్యక్రమంలో శ్రేణులు భారీగా హాజరవ్వాలని కోరారు. కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు చల్లా పిచ్చిరెడ్డి, ఎంపిపి జి.వెంకటేశ్వర్లురెడ్డి, వైస్ ఎంపిపి ఎస్.బాబు, మాజీ ఎంపిపిలు ఎ.పిచ్చిరెడ్డి, జి.కోటేశ్వరావు, నాయకులు సాంబశివరావు, ఖాశీం, రామాంజినేయులు, సాల్మన్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు వాహన తనిఖీలు

**ప్రజాశక్తి-చిలకలూరిపేట**

రవాణా శాఖాధికారులు, ఆర్టీసీ, పోలీసులు సంయుక్తంగా పట్టణంలో శనివారం వాహన తనిఖీలు చేపట్టారు. సహాయ వాహన తనిఖీ అధికారి కె.ఎల్.రావు మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాలు గతంలో కంటే పెరిగాయని, వాటిని నియంత్రించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. పరిమితికి బరువుతో వెళ్తున్న, హెల్మెట్ లేని 12 మంది వాహనదార్లపై కేసులు నమోదు చేశామన్నారు. నాలుగు వాహనాలను స్వాధీనం చేసుకున్నామని, అపరాధ రుసుం కింద రూ.63930 వసూలు చేశామని తెలిపారు. తనిఖీలు నిరంతరం ఉంటాయని, వాహనదార్లు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. తనిఖీల్లో ఆర్‌టిసి డిఎం రాంబాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఇదిలా ఉండగా చిలకలూరిపేట, అమరావతిలో తనిఖీల్లో భాగంగా 9 వాహనాలను స్వాధీనం చేసుకుని మొత్తంగా రూ.1.44 లక్షలు జరిమానా విధించినట్లు పల్నాడు జిల్లా రవాణాశాఖాధికారి జి.సంజీవ్‌కుమార్ తెలిపారు.

## పండ్ల విక్రేతలతో ఎస్‌ఐ సమావేశం

**ప్రజాశక్తి - మాచర్ల**

ట్రాఫిక్ నియంత్రణకు వ్యాపారులు, ప్రజలు సహకరించాలని పట్టణ ఎస్సై సంధ్యారాణి కోరారు. పండ్ల విక్రేతలతో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శనివారం సమావేశమైన ఎస్‌ఐ మాట్లాడుతూ ట్రాఫిక్ పై వివరించారు. బండ్లపై పండ్ల వ్యాపారం చేసేవారు తమ బండ్లను రోడ్లపై ఉంచి ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పట్టణంలో రోజు రోజుకూ ట్రాఫిక్ సమస్య పెరుగుతున్న దృష్ట్యా ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా చూడాల్సిన బాధ్యత వ్యాపారస్తులపై, ప్రజలపై ఉందన్నారు. ప్రతి దుకాణదారుడు తమ దుకాణాల ముందు వాహనాలను నిలుపుదల చేయకుండా చూడాలన్నారు. వాహనదారులు కూడా తమ వాహనాలను రోడ్లపై పార్కింగ్ చేయకుండా, పార్కింగ్ స్థలాల్లో పార్కింగ్ చేయాలని సూచించారు. ఎఎస్‌ఐ రమేష్ పలు సూచనలు చేశారు.

# విస్తృత ఉద్యోగావకాశాలను యువత అందిపుచ్చుకోవాలి: జీవీ

**ప్రజాశక్తి - వినుకొండ**

## జాబ్‌మేళాలో 521 మందికి ఉద్యోగాలు

ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేటురంగంలోకి లభిస్తున్న విస్తృత ఉద్యోగ అవకాశాల్ని యువత అందిపుచ్చుకోవాలని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. కేవలం రూ.1200 జీతంతో సేల్స్ రిప్రజెంటేటివ్‌గా ప్రారంభించి ఎదిగిన తన జీవిత ప్రస్థానమే అందుకు నిదర్శనమన్నారు. పల్నాడు జిల్లా వినుకొండలో శనివారం ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా నిర్వహించగా 28 కంపెనీలు ఎంపికలు చేపట్టాయి. 1666 మంది హాజరు కాగా 521 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ ఎంచుకున్న ఉద్యోగాల్లో కష్టపడి పనిచేస్తే సాఫ్ట్‌వేర్‌ను మించిన జీతాలు కూడా సాధించే అవకాశాలు ఉంటాయన్నారు. తమ కంపెనీల్లోనే మార్కెటింగ్

మాట్లాడుతున్న జీవీ ఆంజనేయులు

విభాగంలో నెలకు రూ.లక్ష నుంచి రూ.3 లక్షల వరకు జీతాలు తీసుకుంటున్న ఉద్యోగులు ఉన్నారని చెప్పారు. మార్కెటింగ్ రంగంలో విస్తృత అవకాశాలు ఉంటాయని, నేడు ప్రపంచంలో కంపెనీలకు సీఈవోలుగా ఉన్నవారిలో 65 శాతం మంది ఈ విభాగం నుంచే వచ్చారన్నారు. తాను కూడా అలానే అంచెలంచెలుగా ఎదిగి శివశక్తి బయోను స్థాపించి, 15 రాష్ట్రాల్లో 5 వేల మంది ఉద్యోగులతో వ్యాపారంలో ముందుకువెళ్తున్నానని వివరించారు. ప్రస్తుతం తమ కంపెనీ రూ.1000 కోట్ల టర్నోవర్‌కు చేరిందని, మూడేళ్లలో రూ.2 వేల కోట్లు, ఏడేళ్లలో రూ.5వేల కోట్ల టర్నోవర్ లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. తమ అనుబంధ సంస్థలైన పుష్కళ్ అగ్రి టెక్, షణ్ముక్ అగ్రిటెక్‌లు కూడా వినుకొండ జాబ్ మేళాలలో పాల్గొన్నట్లు తెలిపారు. కష్టపడే వాళ్ల ఎప్పుడూ ముందుకు వెళ్తారని గుర్తు పెట్టుకోవాలని, ఇంటర్యూలను ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, పల్నాడు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఈ.తమ్మాజిరావు, నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అదనపు అధికారి రామాంజనేయులు, జిల్లా ఉద్యోగ కల్పనా అధికారి రవీంద్ర నాయక్, కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సాయికృష్ణ హాస్పిటల్ వైద్యులు సింగరాజు సాయికృష్ణ తదితరులు

# పొగాకు వాడకంతో అనేక రోగాలు

**డాక్టర్ సింగరాజు సాయికృష్ణ - వాహన డ్రైవర్లకు ఉచిత వైద్యశిబిరం**

**ప్రజాశక్తి-సత్తెనపల్లి**

అనేక ఆరోగ్య సమస్యలకు కారణమయ్యే పొగాకు దూరంగా ఉండాలని సాయికృష్ణ హాస్పిటల్ వైద్యులు సింగరాజు సాయికృష్ణ అన్నారు. శనివారం పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక నరసరావుపేట రోడ్డులో సాయికృష్ణ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్స్ ఆవరణలో ఆటో డ్రైవర్స్‌కు రోటరీ క్లబ్ ఆఫ్ సత్తెనపల్లి, లయన్స్ క్లబ్ ఆఫ్ సత్తెనపల్లి సౌజన్యంతో అవగాహనా సదస్సు, ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పొగాకు వాడకం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, దుష్పరిణామాలు, పొగాకు నియంత్రణపై వివరించారు. సుమారు 100 మందికి పైగా బీపీ, షుగర్, ఈసీజీ, ఊపిరితిత్తుల సామర్థ్యం తెలిపే పరీక్షలు చేసి ఉచితంగా మందులిచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ సాయికృష్ణ మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులు వల్ల సిఒపిడి, దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధులు, లంగ్ కాన్సర్, గుండెసంబంధిత వ్యాధులు, నోటి కాన్సర్ వచ్చే ప్రమాదం ఉందన్నారు. యువత సిగరెట్, గుట్కాలకు బానిసలవుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఈ విషయంలో ప్రభుత్వాలు కూడా తగిన చర్యలు తీస్సుకోవాలని కోరారు. పట్టణ ఎస్‌ఐ ఎం.పవన్ కుమార్ మాట్లాడుతూ యువత పట్ల తమ తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. లైన్స్ క్లబ్ జిల్లా అధ్యక్షులు కంబాల వెంకటేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు కిషోర్, రోటరీ క్లబ్ పట్టణ అధ్యక్షులు సాయిప్రసాద్ పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్ బయట ఏర్పాటు చేసిన బుద్ధడి విగ్రహం

# సంస్కృతి ప్రతిబింబించేలా..
# రైల్వే స్టేషన్ అభివృద్ధి

## రూ.12 కోట్ల 56 లక్షలతో మంగళగిరి రైల్వే స్టేషన్‌లో అభివృద్ధి పనులు

పనులు జరుగుతున్న దృశ్యం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణంలో గల రైల్వే స్టేషన్ 12 కోట్ల 56 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. అమరావతి రాజధానిలో మంగళగిరి నియోజక వర్గం కీలకంగా మారనుంది. స్టేషన్ ఆవరణలో జరిగే అభివృద్ధి పనులు పక్కాగా మంగళగిరి సంస్కృతి, సంప్రదాయాలను కళ్ళకు కడుతూ నిర్మాణాలు జరుగుతున్నాయి. మంగళగిరి రైల్వే స్టేషన్‌కు పడమర వైపు ఉన్న గ్రామాల ప్రజల సౌకర్యవంతంగా ఉండేలా పడమర వైపు ప్రవేశ మార్గాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దే విధంగా నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ప్రధానంగా రాజధాని అమరావతి వైభవాన్ని గుర్తు చేస్తూ గౌతమ బుద్ధుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. తూర్పు వైపున మంగళగిరి ప్రజల చేరుకునే ప్రవేశ మార్గంలో మంగళాద్రి వైభవాన్ని గుర్తుచేస్తూ చేనేత మహిళ మగ్గం నేస్తున్నట్లుగా రూపొందించిన నమూనా చిత్రాన్ని ఏర్పాటు చేశారు. రాజధాని అమరావతిలో మంగళగిరి కీలకంగా ఉండటం గుంటూరు విజయవాడలో మధ్య కేంద్రీకృతమై ఉండటంతో ఈ రైల్వే స్టేషన్ ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇటీవల కాలంలో ప్రయాణికుల రద్దీ పెరగడంతో రైల్వే స్టేషన్ నిత్యం కళకళలాడుతోంది. దీనికి తగినట్లుగా అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి. అమృత భారత్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం 12 కోట్ల 56 లక్ష రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగింది. ఈ నిధులతో ఒకటో నెంబర్ ప్లాట్ ఫామ్ పై షెడ్డును విస్తరించారు. ఈ ప్లాట్ గ్రానైట్ ఫ్లోరింగ్ ను ఏర్పాటు చేశారు. సాధారణ ప్రయాణికులు, మహిళ ప్రయాణికులు వేచి ఉండేందుకు వేరువేరుగా వెయిటింగ్ హాల్స్ ఏర్పాటు చేస్తున్నారు. త్రాగునీరు, టాయిలెట్ సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. పడమర వైపున బుకింగ్ కౌంటర్ ఏర్పాటు చేస్తున్నారు. నాలుగో ప్లాట్ ఫామ్ షెడ్డు విస్తరించే పనులు జరుగుతున్నాయి. ప్రయాణికులు కోర్చులను గుర్తించే విధంగా ఇండికేషన్స్ సిస్టం ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే 1,4, ప్లాట్ ఫామ్ లపై రెండు లిఫ్టులను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఐమాక్స్ లైట్లు తూర్పు వైపున, పడమర వైపున ప్రవేశ మార్గం వద్ద సర్కులేటింగ్ ఏరియాను అభివఅద్ధి చేశారు. ఇక రైల్వే స్టేషన్ ముఖద్వారం వద్ద ప్యారిస్ లైట్లు, ఐమాక్స్లైట్లను ఏర్పాటు చేశారు. ఇంకా మరికొన్ని అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి. రైల్వేస్టేషన్లో ప్రస్తుతం 34 రైళ్లు ఆగుతుండగా, వీటిలో 20 ఎక్స్‌ప్రెస్ రైలు, 14 పాసింజర్ రైళ్లు ఉన్నాయి. ఇక మచిలీపట్నం నుంచి హుబ్లీ వెళ్లే అమరావతి ఎక్స్‌ప్రెస్, భువనేశ్వర్ నుంచి బెంగళూరు వైపు వెళ్లే ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆపాలని ప్రయాణికుల నుంచి డిమాండ్ ఉంది. మంగళగిరి రైల్వే స్టేషన్ కు నెలకు 40 లక్షల రూపాయల

ఆదాయం ఉంది. రోజుకు 800 నుండి 900 వరకు ప్రయాణికులు ప్రయాణం చేస్తున్నారు. మంగళగిరి నుండి విజయవాడకు, గుంటూరుకు నెల వారి పాసు 150 రూపాయలకే ఇవ్వడం జరుగుతుంది. భద్రతా దృష్ట్యా ప్లాట్ఫాములపై రాత్రి వేళలో సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు టాయిలెట్స్ నిర్వహణకు సిబ్బందిని కూడా ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. కాగా మంగళగిరి రైల్వే స్టేషన్ పడమర వైపు నుండి తూర్పు బైపాస్ కు అనుసంధానంగా ఉన్న ఈ 17 రహదారిని కలుపుతూ రోడ్డుని నిర్మించి ఉన్నారు. తద్వారా అమరావతి రాజధాని ప్రజలు సులువుగా రైల్వే స్టేషన్ కు చేరుకునే అవకాశం ఉంటుంది. అన్ని అంగులతో మంగళగిరి రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి

దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

## 179వ రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

తమకు న్యాయంగా రావాల్సిన బకాయిల కోసం ఏసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు శనివారం నాటికి 179వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను తుపాకుల నాగేశ్వరరావు, ఎం.ఆశీర్వాదం ప్రారంభించారు. దీక్షలో ఎం.శివమ్మ, వై.రమాదేవి, టి.దుర్గాభవాని, ఎం.గురవయ్య, సారమ్మ, శారద కూర్చున్నారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఏసిసి కార్మికుల సమస్య పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం మరింత చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇశ్రాయేలు, ఇస్మాయిల్, ఎం.గురవయ్య, అంకయ్య, డి.నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## రేపటి ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - దుగ్గిరాల

ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సోమవారం జరిగే ధర్నాను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జెట్టి బాలరాజు కోరారు. స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం జరిగింది. సమావేశంలో బాలరాజు మాట్లాడుతూ ధర్నాలో రైతులు, కౌలు రైతులు పాల్గొనాలని కోరారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర సి-ప్లస్ 50 శాతం కలిపి ధర నిర్ణయించాలని కోరారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని జూన్‌లో అమలు చేయాలని కోరారు. ఉపాధి హామీ కూలీల వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని, వంద రోజులు పనులు కల్పించి 600 రూపాయలు వేతనం ఇవ్వాలని, అడిగిన వారికి వెంటనే పనులు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం,మండల కార్యదర్శి వై బ్రహ్మేశ్వర రావు కవులు రైతుసంఘం మండల అధ్యక్షుడు బి.అమ్మిరెడ్డి, రైతు ఎన్.వెంకటరావు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న వైఎస్ఆర్‌సిపి నాయకులు

## 4న వెన్నుపోటు దినం

### వైసిపి నేతల వెల్లడి

ప్రజాశక్తి గుంటూరు జిల్లా ప్రతినిధి

టిడిపి కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చనుందుకు నిరసనగా జూన్ 4న వెన్ను పోటు దినంగా పాటించాలని కోరుతూ వైసిపి నాయకులు శనివారం పార్టీ కార్యాలయంలో పోస్టర్ విడుదల చేశారు. పార్టీ జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు, ఎమ్మెల్సీలు లేళ్ళ అప్పిరెడ్డి, చంద్రగిరి ఏసురత్నం, పార్లమెంట్ పరిశీలకులు పోతిన మహేష్, గుంటూరు నగర అధ్యక్షురాలు షేక్ నూరి ఫాతిమా, మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల రాజ నారాయణ పాల్గొన్నారు. అనంతరం గుంటూరు పశ్చిమ నియోజకవర్గం సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో అంబటి మాట్లాడుతూ ఏడాది పాలనలో ఓటు వేసిన ప్రజలకు వెన్నుపోటు ,అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క హామీనీ పూర్తిగా అమలు చేయ లేదు, మోసపూరిత వాగ్ధానాలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారని కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. చంద్రబాబు మోసాలను ఎండగడుతూ జూన్ 4న 'వెన్నుపోటు దినం' పేరుతో నిరసనలు చేపట్టి గుంటూరులో కలెక్టర్‌కి వినతిపత్రాల సమర్పిస్తామని తెలిపారు. ఎమ్మెల్సీలు లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఏడాది కాలంలో ఒక్కటి కూడా పూర్తిగా అమలు చేయకుండా ప్రజలను వెన్నుపోటు పొడిచిందని మండిపడ్డారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సిఐటియు ఆవిర్భావ దినోత్సవం

సిఐటియు పతాకాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

సిఐటియు ఆవిర్భావ దినోత్సవం యర్రబాలెంలో ఘనంగా జరిగింది. శుక్రవారం సాయంత్రం సిఐటియు పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి టి.బాబు, సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్షులు ఎం.రవి మాట్లాడుతూ ఎర్రజెండా అండతో కార్మిక వర్గం అనేక హక్కులు సాధించుకుందని అన్నారు. కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తున్న సిఐటియు ఆవిర్భావ దినం సందర్భంగా పతాకాల ఆవిష్కరించామన్నారు. కార్మికులు ఎన్నో త్యాగాలు చేసి సాధించుకున్న హక్కులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాలరాసే ప్రయత్నాలు చేస్తోందన్నారు. కార్పొరేట్లను మెప్పించేందుకే లేబర్ కోడులను కేంద్రం తెచ్చిందన్నారు. లేబర్ కోడుల వల్ల కార్మికులు అన్ని హక్కులు కోల్పోతారని, కార్మికుల గొంతులకు లేబర్ కోడులు ఉరి తాళ్లుగా మారుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా జులై 9న జరిగే దేశవ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని రవి కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు టి.ఆదిలక్ష్మి, కె.కోటేశ్వరి ఎం.పార్వతి, ఎన్.దివ్య, ఎం.నాగేశ్వ రరావు టి.ఆంజనేయులు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల వేతనాలు వెంటనే చెల్లించాలి

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న బాలరాజు

ప్రజాశక్తి - దుగ్గిరాల

పెండింగ్‌లో ఉన్న ఉపాధి కూలీల వేతనాలు వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జెట్టి బాలరాజు అన్నారు. శనివారం మండలంలోని చిలువూరు గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశానికి వెళ్లి కూలీలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ గ్రామంలో ఆరు వారాలుగా పనిచేస్తున్నా వేతనాలు చెల్లించలేదని కూలీలు చెప్పారని, వారు ఎలా బతకాలని ప్రశ్నించారు. గతంలో ఉపాధి హామీ పనికి వెళ్లే వారికి మంచినీళ్లు పనిముట్లు నీళ్ల కోసం టెంట్ ఎండాకాలంలో మజ్జిగ ఓవర్సీస్ ప్యాకెట్లు ఇచ్చేవారని కనీసం మంచినీళ్లు కూడా ఇవ్వట్లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పనిలో మనం ఎంత తవ్వితే అంత కూలి వస్తుందని, రోజు కూలి కాదని చెప్పారు. కూలీలు చేసే పని తగ్గించి కాంట్రాక్టర్లు రాజకీయ నాయకులు జేబులు నింపే పనులకు సిమెంట్ రోడ్లు, భవనాలకు డబ్బులు చెల్లించి కూలీలు కడుపు కొడుతున్నారని చెప్పారు. ఈ పథకాన్ని పేదలంతా తమ బాధ్యత అనుకుని కాపాడుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో ఎన్.బుజ్జి, వెంకటేశ్వరరావు, రాంబాబు, అర్జున్ పాల్గొన్నారు

## నదిలో అప్రమత్తంగా ఉండండి

ప్రజాశక్తి- తాడేపల్లి

నది వద్ద పర్యటిస్తున్న ఎస్ఐ ఖాజావలి

కృష్ణా నది సోయగాలను తిలకించటానికి వచ్చే ప్రజలు నదిలో అప్రమత్తంగా ఉండాలని తాడేపల్లి ఎస్ఐ ఎస్.కె. ఖాజావలి హెచ్చరించారు. ఈ సంవత్సరం ఋతుపవనాలు ముందే రావడంతో, కృష్ణా నదికి వరద నీరు వస్తుందని తెలియడంతో అధిక సంఖ్యలో ప్రజలు శనివారం సీతానగరం వైపు కృష్ణానది లోకి దిగి సేదదీరారు. కొంతమంది స్నానాలకు చేశారు. విషయం తెలియటంతో ఎస్ఐ ఖాజావలి ఆ ప్రాంతానికి చేరుకొని ప్రజలకు తగిన హెచ్చరికలు జారీ చేశారు. నదిలో సుడిగుండాలు ఉంటాయని చెప్పారు. ఎవరు కూడా నది లోపలికి వెళ్ళవద్దని సూచించారు.

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన అందరి బాధ్యత

ప్రజాశక్తి-గుంటూరు

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి అన్నారు. డిఆర్ఒ అధ్యక్షతన శనివారం బాలకార్మిక చట్టం జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఒ మాట్లాడుతూ ప్రభుత్వంతోపాటు ప్రతి పౌరుడూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని షాపులు, సంస్థలు బాల కార్మికుల రహితంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. గుంటూరు జిల్లాను బాలకార్మిక రహిత జిల్లాగా మార్చటానికి అందరూ కృషి చేయాలని ఉపకార్మిక కమిషనర్ గాయత్రిదేవి అన్నారు. బచ్‌పన్ బచావో స్టేట్ కోఆర్డినేటర్ తిరుపతిరావు మాట్లాడుతూ 14-18 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న వారిని బాల కార్మికులుగా పరిగణిస్తామని అన్నారు. సమావేశంలో చైల్డ్ వెల్ఫేర్ విభాగం వారు, సిఆర్ఎఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## యోగాంధ్ర పోటీలకు ఆహ్వానం

### కలెక్టర్ అరుణ్ బాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

యోగాంధ్ర మాసోత్స వాలలో భాగంగా గ్రామ, వార్డు, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి యోగా పోటీలు జరగ నున్నా యని గ్రామ స్థాయి విజేతలు మండలస్థాయికి, మండల స్థాయి విజేతలు జిల్లాస్థాయికి, జిల్లాస్థాయి విజేతలు రాష్ట్ర స్థాయికి అర్హత సాధిస్తారని కలెక్టర్ పి.అరుణ్ బాబు ఓ ప్రక టనలో తెలిపారు. ఆసనాల ప్రదర్శన (సూర్య నమస్కార్ ఛాలెంజ్, ప్రాణా యామం, మెడిటేషన్), ఆర్టిస్టిక్ యోగా (యోగా సాంగ్, యోగా పెయింటింగ్, యోగా స్కిట్, రోల్‌ప్లే), వైజ్ఞానిక యోగా (యోగా క్విజ్, యోగా పోస్టర్, యోగా స్లోగన్, యోగా ఎస్సే), యోగా షార్ట్‌ఫిల్మ్, యోగా ఫోటోగ్రఫీలో పోటీలు జరుగుతా యని, గ్రూప్ విభాగంలో సింక్రనైజ్డ్ గ్రూప్ యోగా, మిక్స్‌డ్ ఏజ్ గ్రూప్ యోగా పోటీలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. జూనియర్ గ్రూప్ (10-18 ఏళ్లు), యంగ్ గ్రూప్ (19-35 ఏళ్లు), సీనియర్ గ్రూప్ (35 ఏళ్ళ ఆపైన) కేటగిరీల్లో పోటీలు జరుగుతాయన్నారు. యోగా పోస్టర్, యోగా స్లోగన్, యోగా షార్ట్‌ఫిల్మ్, యోగా ఫోటోగ్రఫీ విభాగాల్లో పోటీపడాలనుకునే ఔత్సాహికులు తమ ఎంట్రీలను జూన్ 10వ తేదీ లోగా 9440611107 నందు సంప్రదిం చాలని సూచించారు. వివిధ పోటీల్లో విజేతలకు అవార్డుల ప్రదానం ఉంటుందని, ఔత్సాహికులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలన్నారు.

## పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కన్నా

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు.సత్తెనపల్లి పట్టణంలో 29వ వార్డులో ఎమ్మెల్యే ఇంటి ఇంటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను శనివారం పంపిణీ చేశారు.ఒకటో తేదీ ఆది వారం కావడంతో ఒకరోజు ముందుగానే పింఛన్లు అందజేస్తున్నా మని ఎమ్మెల్యే లబ్ధిదారులకు వివరించారు.ఈ కార్యక్రమం కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ

ప్రజాశక్తి -మాచర్ల

మాచర్ల పట్టణంలోని అన్ని వార్డులలో శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరిగింది. పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో అధికారులు కూటమి నాయకులు పాల్గొని పెన్షన్లను పంపిణీ చేశారు. 14, 8వ వార్డులలో జరిగిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మద్దిగపు చిన్న వెంకటరామిరెడ్డి, మద్దిగపు శ్రీనివాసరెడ్డి (బుల్లి రెడ్డి) పాల్గొని పెన్షన్లను పంపిణీ చేశారు. 26వవార్డులో మాజీ కౌన్సి లర్ షేక్ జానీ భాష లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేశారు.

పదవీ విరమణ పొందిన పోలీసులను సత్కరించిన ఎస్‌పి

## పదవీ విరమణ పొందిన పోలీసులకు ఎస్‌పి సత్కారం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం ఉద్యోగ విరమణ పొందిన పోలీసు సిబ్బందిని ఎస్‌పి కె.శ్రీనివాసరావు సన్మానించి, ఆత్మీయ వీడ్కోలు పలికారు.పోలీసు శాఖలో విశేష సేవలు అందించి పదవీ విరమణ పొందిన వెంకయ్య, కోటిరెడ్డి, వెంకటేశ్వర్లు, మధుసూదనరావు, ఎం.నాగేశ్వరరావు సత్కరిం చారు. ఉద్యోగ విరమణ అనంతరం సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అడ్మిన్ ఎస్పీ జెవి. సంతోష్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ వి. సత్తి రాజు, డీసీఆర్బి సీఐ ఎం. శ్రీని వాసరావు, హోంగార్డ్ ఆర్ఐ ఎస్. కృష్ణ, వెల్ఫేర్ ఆర్ఐ ఎల్. గోపి నాథ్, ఏవో టి. దుర్గాప్రసాద్, పల్నాడు జిల్లా పోలీసు అసోసి యేషన్ ప్రెసిడెంట్ టి. మాణిక్యాలరావు సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సెలవు అయినా పింఛన్లు పంపిణీ : జీవీ

ప్రజాశక్తి - వినుకొండ

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన దగ్గర్నుంచి సంక్షే మం మూడు పువ్వులు, ఆరు కాయలుగా అమలవు తోందన్నారు ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ప్రతి నెల 1వ తేదీనే 65లక్షలమందికి ఉద యమే తలుపు తట్టి మరీ పింఛన్లు ఇస్తున్నారని, 1వ తేదీ సెలవు అయితే ముందు రోజే లబ్ధిదారులకు పింఛన్లు అందిస్తూ ఉండడం ముఖ్యమంత్రి చంద్ర బాబు మంచి మనసుకు నిదర్శనమన్నారు. వినుకొండ 26వ వార్డు కట్ట కింద బజారు ప్రాంతంలో చీఫ్‌విప్ జీవీ పలువురు లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ఇచ్చినమాట నిలబెట్టుకునే ఏకైక నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కార్పొరేషన్ల తరపున రుణాల ద్వారా కూడా పేదల అభివృద్ధికి బాటలు వేస్తున్నామన్నారు. విజన్-2047, అప్పటికి రాష్ట్ర తలసరి ఆదాయం రూ.55లక్షలకు చేర్చాలన్నది సీఎం చంద్ర బాబు లక్ష్యంగా చెప్పారు. ప్రధాని మోదీ కూడా రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టుకు నిధులతో పాటు అనేకాంశాల్లో రాష్ట్రానికి సహాయ, సహకారాలు అంది స్తున్నారని అన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ గ్రామాల్లో అభివృద్ధికి కృషి చేస్తున్నారని, సీసీ రోడ్లు, డ్రెయిన్లు నిర్మిస్తున్నారని తెలిపారు. 20 లక్షల మంది ఉద్యోగ, ఉపాధి అవకాశాలే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. కార్యక్రమంలో జీడీసీసీబీ ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పింఛను అందజేస్తున్న ఎమ్మెల్యే ఆంజనేయులు

ప్రజాశక్తి-పిడుగురాళ్ళ

ప్రజా అభివృద్ధే ధ్యేయంగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రోజు ముందుగానే పింఛన్ల పంపిణీ చేస్తున్నామని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. శనివారం పట్టణంలోని తెదేపా కార్యాలయంలో పింఛన్ల పంపిణీ చేశారు. గత ప్రభుత్వంలో ప్రజలు పింఛన్ల కోసం, ఉద్యోగులు జీతాల కోసం ఎదురు చూడాల్సి వచ్చేదనీ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 1వ తేది ఆది వారం అయితే ముందురోజే పింఛన్లు పంపిణీ చేస్తున్నామని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు

## పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

ప్రజాశక్తి- మాచర్ల రూరల్

ప్రతి పౌరునికి రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండాలని మాచర్ల తహశీల్దార్ కిరణ్ కుమార్, కమిషనర్ వేణుబాబు, పట్టణ ఎస్ఐ సంధ్యారాణి అన్నారు. పట్టణంలోని ఎస్సీ కాలనీలో పౌరహక్కుల దినోత్సవం కార్యక్రమం జరిగింది. అధికారులు మాట్లాడుతూ ప్రతి పౌరుడికి సమానత్వం, స్వేచ్ఛగా జీవించే అవకాశాన్ని రాజ్యాంగం కల్పించిందన్నారు. బీద, ధనిక తేడా లేకుండా అందరు సమానంగా సేవలను పొందొచ్చని చెప్పారు. హక్కులకు భంగం కలిగించిన వారికి చట్టరీత్యా శిక్షలుంటా యన్నారు. కార్యక్రమంలో కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## సబ్ జైలు సందర్శించిన న్యాయమూర్తి

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

స్థానిక సబ్ జైలును మండల న్యాయ సేవాధికార కమిటీ ఛైర్మన్, సీనియర్‌సివిల్ న్యాయమూర్తి వి.విజయ్ కుమార్ రెడ్డి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన జైలు గదులను పరిశీలించారు. అనంతరం ఖైదీలకు సంబం ధించిన రిజిస్టర్‌ను పరిశీలించారు. ఖైదీలకు ఇస్తున్న ఆహా రాన్ని, వాటి నాణ్యతా ప్రమాణాలను పరిశీలించారు. అక్కడ ఉన్న ముద్దాయిలు అందరికి బెయిల్ వచ్చిందా, ఎన్ని రోజులు గా రిమాండ్లో ఉన్నారనే విషయాలను అడిగి తెలుసు కున్నారు. 70 ఏళ్ళు నిండిన ముద్దాయిలు ఉన్నారా అని అడుగగా జైలు సూపరింటెండెంట్ వెంకటరత్నం 20 ఏళ్ళు లోపు, 70 దాటిన వారు ఎవరూ లేరని చెప్పారు. ఆ యన వెంట ప్యానెల్ న్యాయవాది బిఎల్ కోటేశ్వరరావు ఉన్నారు.

ఖైదీలకు ఇస్తున్న ఆహారాన్ని పరిశీలిస్తున్న న్యాయవాది

## తిమ్మాపురం హైస్కూలు టీచర్లకు హెచ్‌ఎంగా పదోన్నతులు

ప్రజాశక్తి - యడ్లపాడు

మండలంలోని తిమ్మాపురం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్లుగా సేవలు అంది స్తున్న షేక్ ఖాజావలి, మేకపోతుల వెంకటేశ్వరరావుకు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతులు లభిం చాయి. ఈ సందర్భంగా శనివారం సాయంత్రం తిమ్మాపురం హైస్కూల్ ఆవరణలో వీడ్కోలు సభ నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏవీ.నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ ఛైర్మన్ పి శ్రీనివాస రావు, సభ్యులు పి.రాధ అతిథులుగా పాల్గొన్నారు. సహోపా ధ్యాయులు ఏవీఎస్‌హెచ్ ప్రసాద్, శివనాగేశ్వరరావు, నెహ్రూబాబు, రమాదేవి, రీటా రాజేశ్వరి, చాముండేశ్వరి, మాలతి, షర్మిల పుష్ప గుచ్ఛాలు అందించి, శాలువాలతో సత్కరించారు. ఉపా ధ్యాయులు సుభాని, మాధవ్, వెంకటబాబు, వాసు అభినందించారు.

## రాష్ట్రాభివృద్ధికి దిక్సూచిగా మంత్రి లోకేష్ ప్రతిపాదనలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మహానాడు వేదికగా మంత్రి నారా లోకేష్ ప్రతిపాదిం చిన ఆరు శాసనాలు రాష్ట్రాభివృద్ధికి, రాష్ట్ర ప్రజల భవిష్యత్తు, సమగ్రాభివృద్ధి, సంక్షేమానికి దిక్సూచిగా నిలవనున్నాయని తెలుగు యువత జిల్లా నాయకులు గంగిరెడ్డి శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం టిడిపి జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం నాడు ఎన్టీఆర్ టిడిపి స్థాపించి నియంత ృత్వాన్ని తరిమేస్తే నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలుగు వారి ఆత్మవిశ్వాసం అనే నినాదం తో తెలుగు ప్రజల భవిష్యత్తుకు పునాది వేశారన్నారు. ఆ ఇద్దరి స్ఫూర్తితో ప్రజల కు, పార్టీకి, కార్యకర్తలకు మంచి భవిష్యత్తు అందించేందుకు నారాలోకేష్ ఆరు శాసనాలను ప్రతిపాదించడం తెలుగు జాతికే గర్వకారణ మన్నారు.

## గాంధీ విగ్రహం దగ్గర మద్యం దుకాణాలు తొలగించాలని వినతి

వినతిపత్రం ఇస్తున్న మాలమహానాడు, బిసి సంఘ నాయకులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణం పురపాలక సంఘం కార్యాల యం సమీపంలో గాంధీ విగ్రహం వద్ద ఉన్న కళ్యాణి వైన్స్, రామచంద్ర బార్ అండ్ రెస్టారెంట్లను అక్కడి నుండి మార్చా లని కోరుతూ మాల మహానాడు, బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ కె.మణికంఠకు వినతి పత్రం అందజేశారు. మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధి కార ప్రతినిధి బాదుగున్నల శ్రీను మాట్లాడుతూ పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణం మున్సిపల్ కార్యాలయం వద్ద మద్యపాన నిషేధ ఉద్యమకారులు స్వాతంత్ర్య సమర యోధులు గాంధీ విగ్రహం సమీపంలో కళ్యాణి వైన్స్, రామ చంద్ర బార్ రెస్టారెంట్లు ఏర్పాటు చేయడంతో పాదచారు లు వాహనదారులకు, విద్యార్థులకు ఇబ్బందిపడుతున్నా రన్నారు. గాంధీ వర్ధంతి జయంతి స్వాతంత్ర దినోత్సవం, రిపబ్లిక్ డే నిర్వహిస్తున్న రోజులలో సైతం మద్యం దుకా ణాలు కొనసాగిస్తున్నారన్నారు. ఆయా మద్యం దుకాణాలు మరో ప్రాంతానికి మార్చాలని జాతిపిత గాంధీ ఆశయాలు కొనసాగించేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని కోరారు. సంచార జాతుల సంఘం జిల్లా అధ్య క్షుడు అన్నపురెడ్డి మంగయ్య పాల్గొన్నారు.

## మూసుకు పోయిన పేగుకు ట్యూబ్ బెలూన్‌తో అరుదైన చికిత్స

ప్రజాశక్తి-చిలకలూరిపేట



నసోడుయోడెనల్ ట్యూబ్ బెలూన్‌తో చికిత్స

పట్టణంలోని ప్రము ఖ వైద్యశాల జానకి నర్సింగ్ హోమ్ డాక్టర్ బలరామ కృష్ణ లివర్ అండ్ గ్యాస్ట్రో సెంటర్లో గురువారం అరుదైన వైద్య చికిత్స చేసినట్లు తెలిపారు. కొంత కాలంగా కడుపులో మంట, తిన్న వెంటనే వాంతులతో బాధ పడుతున్న యువతి గురు వారం ఆసుపత్రికి రాగా వైద్య పరీక్షలు నిర్వహించారు. పేగులో సమస్య వున్నట్టు గుర్తించి వైద్యం చేసారు. పేగు మూసుకు పోయినందున ఆహారం లోపలికి పోకుండా చేస్తు న్నట్టు గుర్తించారు. లివర్ అండ్ గ్యాస్ట్రో వైద్య నిపుణు లు డాక్టర్ బలరామ కృష్ణ తేజస్వి ఎండో స్కోపి విధానంతో వైద్యం చేసారు. పేగుకు నసోడుయో డెనల్ ట్యూబ్ బెలూన్‌తో మూసుకు పోయిన పేగుకు ద్వారం కల్పించారు. ఆ ట్యూబ్ ద్వారానే ఆహారం పంపు తున్నామన్నారు. ఇలాంటి రోగులకు శస్త్రచికిత్స అవసరం లేకుండ ఇప్పుడు అధునాతన పరికరాలు, వైద్య విధానంతో చికిత్స చేయ టానికి వీలవుతుందని డాక్టర్ బలరామకృష్ణ తెలిపారు. రెండు రోజుల పర్యవేక్షణ అనంతరం శనివారం డిశ్చార్జ్ చేశామన్నారు. ప్రస్తుతం ఆ యువతికడుపునొప్పి, మంట, వాంతులు లేకుండా మామూలు స్థితిలో వున్నారని తెలిపారు.

## విద్యార్థులకు చెక్కు అందజేత

ప్రజాశక్తి - అచ్చంపేట

స్నేహహస్తాలు ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీటెక్ విద్యార్థుల కు అందజేస్తున్న సాయాన్ని అచ్చంపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పోలూరి శ్రీనివాసరావు రూ.12 వేల చెక్కును ఆ విద్యార్థులకు శనివారం అచ్చంపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో అందజేశారు ఈ సందర్భంగా ఆయన బీటెక్ మూడో సంవత్సరం విద్యార్థిని బొల్లాపల్లి మండలం మద్దినేని శిరీషకు రూ. 60 వేల చెక్కును, గంగుల పాలెం గ్రామానికి చెందిన మద్దినేని భానుతేజ గతంలో తల్లి మృతి చెందగా ఇటీవల తండ్రి కూడా గుండె పోటుతో మృతి చెందారు. ఆ విద్యార్థికి రూ.60 వేల చెక్కు ను సీఐ చేతుల మీదుగా అంద జేశారు. కార్యక్రమంలో మన్నెం భద్రయ్య పోలీస్ సిబ్బంది స్నేహ హస్తాలు కోఆర్డినేటర్ తాయి కరిముల్లా బాబు పాల్గొన్నారు.

## హక్కులు తెలుసుకున్నప్పుడే సద్వినియోగం చేసుకోగలం

ప్రజాశక్తి - యడ్లపాడు

మండల కేంద్రమైన యడ్లపాడులో జిల్లా ఉన్నతాధికా రుల ఆదేశాల మేరకు శనివారం యడ్లపాడు మండలంలోని ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా అధికారులు హక్కులపై అవగాహన కల్పించారు. అధికారు లు మాట్లాడుతూ మన దేశ రాజ్యాంగం అందించిన హక్కు లు తెలియక చాలామంది ఆవేదనకు గురవుతున్నారన్నారు. సాక్షరత ఒక్కటే కాదు, చట్ట పరిజ్ఞానం కూడా సమాజ నిర్మాణానికి అవసరమన్నారు. కార్యక్రమంలో ఉప తహసీల్దార్ అనురాధ, ఆర్ఐ ముప్పాళ్ల సుబ్బారావు, ఏఎస్ఐ కోటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి శశికళ, వీఆర్వో కేపీచారి, గ్రామస్తులు పోపూరి రాఘవయ్య, గోనుగుంట్ల శ్రీనివాసరావు, రఫీ, కాలనీ వాసులు హాజరయ్యారు.

## యోగాతో జీవనాడులు ఉత్తేజం

### డ్వామా పిడి ఎం.సిద్ధలింగ మూర్తి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

యోగాసనాలతో మానవ జీవ నాడులు ఉత్తేజమవు తాయని పల్నాడు జిల్లా డ్వామా పిడి ఎం. సిద్ధలింగ మూర్తి అన్నారు. యోగాంధ్ర-25 కార్యక్రమంలో భాగంగా శని వారం నరసరావుపేట పట్టణంలోని యోగాన్స్టిట్‌లో డ్వామా ఏపిడి, ఏపిఎం, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్ ఇతర సిబ్బందికి యోగాసనాలపై యోగా గురువులు శిక్షణ ఇచ్చారు. ప్రాణాయామంతో పాటు వివిధ భంగిమల యోగాసనాలను వేయించారు. ఈ సందర్భంగా సిద్ధలింగ మూర్తి మాట్లాడుతూ కలెక్టర్ పి.అరుణ్ బాబు ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ యోగాసనాలు అలవర్చుకునే విధంగా యోగా గురువుతో శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత రోజుల్లో మానసిక ప్రశాంతత, పని ఒత్తిడిని జయించేందుకు యోగా సాధన ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు. యోగాలో డ్వామా ఇతర శాఖల సిబ్బంది 575 మంది పాల్గొన్నారు.

విద్యార్థినికి చెక్కు అందిస్తున్న తహశీల్దార్

## విద్యార్థినికి ఆర్థిక సాయం

**ప్రజాశక్తి - దుగ్గిరాల**

పదో తరగతి పరీక్ష ఫలితాలలో మండల వ్యాప్తంగా అత్యధిక మార్కులు (575) పొందిన రేవేంద్రపాడు గ్రామానికి చెందిన గంప ఉమామహేశ్వరికి గివింగ్ బ్యాక్ టు సొసైటీ ఆర్గనైజేషన్ వారు శనివారం పదివేల రూపాయల చెక్కును తహశీల్దార్ ఐ.సునీత చేతుల మీదుగా అందజేశారు. చెక్కుతోపాటు తహశీల్దార్ రెండు జతలు బట్టలు విద్యార్థినికి అందజేశారు. ఉమామహేశ్వరికి తండ్రి లేరని, ఉన్నత చదువులకు కూడా సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారని తహశీల్దార్ తెలిపారు.

ర్యాలీలో పాల్గొన్న డాక్టర్ ఇందిరా, సిబ్బంది

## పొగాకు ఉత్పత్తులు ప్రాణాంతకం

**ప్రజాశక్తి - దుగ్గిరాల**

పొగాకు ఉత్పత్తులు ఏ విధంగా వాడినా ప్రమాదమే నని స్థానిక పీహెచ్‌సి వైద్యురాలు ఇందిరా తెలిపారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శనివారం ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీని నిర్వహించారు. అయితే కోవిడ్ నిబంధనలు పాటిస్తూ చాలా తక్కువ మందితో ఈ ర్యాలీని నిర్వహించటం విశేషం. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ పొగాకు వాడకం వలన నోటి క్యాన్సర్ ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో పాటు శరీరంలోని అనేక అవయవాలు జబ్బుల బారిన పడే అవకాశం ఉందన్నారు. పొగాకు ఉత్పత్తుల వాడకాన్ని నివారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న బీఎస్పీ నాయకులు

## దళిత యువకులపై దాడికి ఖండన

**ప్రజాశక్తి-తెనాలిరూరల్**

మామూళ్లు సమర్పించలేదన్న నెపంతో ఇటీవల దళిత, మైనారిటీ యువకులపై పోలీసులు జరిపిన దాష్టికాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ తెలిపారు. ఈ ఘటనపై శనివారం బాధిత కుటుంబ సభ్యులను కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గౌతమ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా దళితులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గంజాయి కేసులో ముడుపులు చెల్లించలేదన్న నెపంతో తెనాలి దళిత యువకులపై బహిరంగంగా థర్డ్ డిగ్రీ ప్రయోగించడం హేయమైన చర్య అన్నారు. చట్టాలను ఉల్లంఘించిన పోలీసులను సస్పెండ్ చేయాలని, లేదంటే చలో తెనాలికి పిలుపునిస్తామని అన్నారు. కార్యక్రమంలో బిఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.పుష్పరాజు, బిఎస్పి ఎ.పి కోఆర్డినేటర్ ఆర్.జె మల్లికలు, తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుంచి కుట్టు శిక్షణ ప్రారంభం

**ప్రజాశక్తి - పెదనందిపాడు**

పెదనందిపాడు తేళ్ళ నారాయణ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో, ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) వారి సహకారంతో మహిళలకు కుట్టు శిక్షణ 4 వ బ్యాచ్‌ని మాజీ శాసన మండలి సభ్యులు కె.ఎస్.లక్ష్మణరావు ప్రారంభిస్తారని విజ్ఞానాన్ని కేంద్రం కన్వీనర్ దొప్పలపూడి రమేష్ బాబు శనివారం పత్రికా విలేఖరులకు తెలిపారు. ఇప్పటి వరకు మూడు బ్యాచ్‌లలో 75 మందికి కుట్టు శిక్షణ ఇచ్చినట్లు తెలియజేశారు. శిక్షణ పొందిన కొంత మంది పేద మహిళలకు దాతల సహాయంతో ఉచితంగా మిషన్లు అందించినట్లు ఆయన తెలిపారు.

# పొగాకు వాడకంతోనే క్యాన్సర్ కేసులు

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయలక్ష్మి**

ర్యాలీని ప్రారంభిస్తున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయలక్ష్మి

**ప్రజాశక్తి - పెదకాకాని**

పొగాకు ఎక్కువగా వాడటం వల్లనే క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయలక్ష్మి అన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సిబార్ దంత వైద్యకళాశాల, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులు వాడటంతో పర్యావరణ కాలుష్యంతో పాటు వారికి వారి కుటుంబానికి ఎన్నో ఆరోగ్య సమస్యలు, క్యాన్సర్ వంటి ప్రాణాంతకమైన వ్యాధులు వస్తాయని, అందువలన వ్యతిరేకించాలని అన్నారు. సిబార్ దంత వైద్య కళాశాల ప్రజా ఆరోగ్య విభాధిపతి డాక్టర్ పి.శ్రీనివాస్ మాట్లాడుతూ పొగాకు వాడకం అరికట్టుట ఎంత ముఖ్యమో పొగాకు సంబంధిత పదార్థాల తయారీని నియంత్రించడం కూడా అంతే ముఖ్యమని అప్పుడే మనము విజయవంతంగా ఎన్నో శారీరక రుగ్మతలను, క్యాన్సర్‌ని నివారించవచ్చని తెలిపారు. ఓరల్ పాథాలజీ విభాగపు ప్రొఫెసర్ డాక్టర్ కె. లలిత్ ప్రకాష్ చంద్ర మాట్లాడుతూ నేడు ఎక్కువమంది క్యాన్సర్ బారిన పడటానికి కారణం పొగాకు ఉత్పత్తులే అన్నారు. సిబార్ కళాశాల డీన్ డాక్టర్ ఎల్.కృష్ణప్రసాద్ మాట్లాడారు. ఈ కార్యక్రమములో కళాశాల డైరెక్టర్ డాక్టర్ కృష్ణమోహన్, ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వి.రమణారెడ్డి,మెడికల్ ఆఫీసర్లు, టిబి నియంత్రణ సంస్థ, ఆశా వర్కర్లు మరియు సిబార్ సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెన్షన్లు పంపిణీ చేసిన మంత్రి నాదెండ్ల మనోహర్

వృద్ధురాలికి పెన్షన్ అందజేస్తున్న మంత్రి నాదెండ్ల

**ప్రజాశక్తి-తెనాలిరూరల్**

ఎన్టీఆర్ పెన్షన్ పంపిణి విధానాన్ని ప్రణాళిక బద్ధంగా నిర్వహిడ్తున్నట్లు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. శనివారం ఎడ్ల లింగయ్య కాలని, కఠెవరం, నందివెలుగు గ్రామాల్లో రాష్ట్ర మంత్రి మనోహర్ వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్ల పంపిణీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెనాలి మున్సిపాలిటీ పరిధిలో దాదాపు 15 వేల మంది లబ్ధిదారులకు పెన్షన్ అందిస్తున్నట్లు తెలిపారు. పెన్షన్ పంపిణి విధానం ద్వారా ప్రతి నెల రూ.7 కోట్లు ప్రభుత్వ నిధులను లబ్ధిదారులకు నేరుగా అందజేస్తున్నామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యేలా ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని మనోహర్ సూచించారు. వార్డు సమస్యలపై సచివాలయ ఉద్యోగులు మరింత బాధ్యతగా వ్యవహరించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. జూన్ 12 నుంచి అందించనున్న కొత్త పెన్షన్లలో తొలి ప్రాధాన్యతగా వితంతువులకు అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో తెనాలి మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, వార్డు కౌన్సిలర్లు దొప్పలపూడి సంధ్యారాణి, గోగిరెడ్డి మానసారెడ్డి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వికలాంగులకు వీల్‌ఛైర్లు పంపిణీ

వీల్‌ఛైర్లు పంపిణీ చేస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

**ప్రజాశక్తి - తాడేపల్లి**

జూబ్లీహిల్స్, పిడుగురాళ్ల లైమ్ సిటీ రోటరీ క్లబ్స్.. షార్ ప్రాజెక్ట్ లో భాగంగా రోటరీ క్లబ్ అఫ్ తాడేపల్లి ఐదు వీల్ ఛైర్లను మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన పరిధిలో క్లబ్ ప్రెసిడెంట్ రమేష్ బాబు, సెక్రటరీ సుకుమార్ రెడ్డి, సర్వీస్ ప్రొజెక్ట్స్ డైరెక్టర్ జొన్నా రాజేష్ ఆధ్వర్యంలో వికలాంగులకు శనివారం పంపిణీ చేశారు. తాడేపల్లి బోసు బొమ్మ సెంటర్ దగ్గర ఒకరికి, ప్రకాష్ నగర్ లో ఇద్దరు ప్రత్యేక వ్యక్తులకు అలాగే శర్మ డాబా వద్ద మరో ఇద్దరు వికలాంగులకు వీల్‌ఛైర్స్ అందజేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అఫ్ తాడేపల్లి సర్వీస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జొన్నా రాజేష్ మాట్లాడుతూ వికలాంగులను ఇబ్బంది పెట్టకుండా వారి ఇంటి వద్దకే వెళ్లి వారికి వీల్ చైర్స్ అందించాలన్న ఆలోచన చేసిన రోటరీ క్లబ్ నిర్వాహకులు అభినందనీయులు అన్నారు. రోటరీ క్లబ్ తాడేపల్లి ప్రెసిడెంట్ రమేష్ బాబు, సెక్రటరీ సుకుమార్ రెడ్డి, తెలుగుదేశం నాయకులు ఇట్టా భాస్కర్, శివానాగేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ ఎలెక్ట్ రామకృష్ణ శెట్టి, డైరెక్టర్లు గోపు నాగరాజేష్, జన్న కిషోర్ జనసేన నాయకులు ఆకుల అజయ్ బాబు, తెలుగుదేశం నాయకులు సూరగని కిరణ్, ఉద్దంటి ధనుష్ కుమార్, దుర్గారావు, సాయిచంద్, కొమ్మల గోపి, కె.శ్రీనివాస్, చిలకలపూడి రాంబాబు, తాడేపల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మురుగునీటితో అపార్ట్‌మెంట్ వాసుల ఇక్కట్లు

మురుగునీరును బయటకు పంపించి చేస్తున్న అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్

**ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్**

ఒకవైపున అకాల వర్షాలు, మరోవైపున గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మారిన కాలానికి అనుగుణంగా ఎం టి ఎం సీ పరిధిలోని కుంచనపల్లి గ్రామంలో ఇటీవల కాలంలో నివాస ప్రాంతాలతో పాటు, బహుళ అంతస్తుల భవనాలు అధికంగానే నిర్మాణాలు జరుపుకుంటున్నాయి. కానీ నివాస ప్రాంతాలలో వాడిన వ్యర్థపు నీరు బయటకు పోయే పారుదల లేక రోడ్లపైనే నిలిచి, దోమలు ప్రబలి, దుర్గంధం వెదజల్లుతోంది. గ్రామ పరిధిలోని ప్రధాన రహదారి వెంట ఉన్న రామ్స్ ఎంక్లేవ్ బహుళ అంతస్తుల భవనం గేటు ముందు మురుగునీరు వచ్చి చేరడంతో అపార్ట్‌మెంట్ వాసులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అపార్ట్మెంట్ పక్కన ఉన్న ఇంటి వైపు నుండి వ్యర్థపు మురుగునీరు అపార్ట్‌మెంట్ వైపు వస్తుండడంతో, అపార్ట్‌మెంట్ వాసులు అసహనానికి గురవుతున్నారు. సంబంధిత గ్రామ సచివాలయ అధికారులు, మున్సిపల్ అధికారులు మురుగునీరు నిలవ ఉండకుండా చర్యలు చేపట్టాలని, అపార్ట్‌మెంట్ వాసులు అనారోగ్యానికి గురికాకుండా చూడాలని కోరుతున్నారు.

## బాధ్యతలు చేపట్టిన ఈవో కోగంటి

**ప్రజాశక్తి - మంగళగిరి**

మంగళగిరి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం నూతన ఈవోగా కోగంటి సునీల్ కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో కంఠంరజు కొండూరులోని మహంకాళి అమ్మవారి ఆలయ ఈవోగా పనిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సహాయ సహకారాలతో దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## రేపటి నుంచి ఉచిత ఓపీడీ సేవలు

**ప్రజాశక్తి - తాడేపల్లి**

ఈనెల 2వ తేదీ నుంచి 15 వరకు ఉచిత ఓపీడీ సేవలు అందిస్తున్న మణిపాల్ హాస్పిటల్స్ డాక్టర్ నందన్ వేమూరి శనివారం తెలిపారు. ప్రతి రోజు మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకు ఉచిత ఓపిడి అందిస్తున్నట్లు చెప్పారు. ఈ వాస్కులర్ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారికి నిపుణుల ద్వారా వైద్య సలహా అందింస్తున్నట్లు, ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని తెలిపారు. అపాయింట్‌మెంట్ కోసం 9392911288 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించండి

**ప్రజాశ క్తి- తాడేపల్లి**

తమ పరిధిలో ఉన్న ప్రజా సమస్యలు పరిష్కరించాలని కాపు కార్పొరేషన్ ఛైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడుని ప్రజా కాపునాడు అధ్యక్షులు ఎ.అంజిబాబు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి కాపునాడు అధ్యక్షులు పుల్లెపు భాస్కరావు, ప్రచార కార్యదర్శి అడపా నరేష్, ఉప కార్యనిర్వాహక కార్యదర్శి మొలబంటి వెంకటేష్, సెక్రటరీ కొత్తూరు వెంకట రామ మోహన్‌రావు, ఉప సెక్రటరీ గాజుల కృష్ణారావు, పసుపులేటి రాజశేఖర్, అల్లమల్ల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చండి...

మాట్లాడుతున్న జంజనం కోటేశ్వరావు

**ప్రజాశక్తి - మంగళగిరి**

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, నెరవేర్చకపోతే ప్రజలు మార్పు కోరుకుంటారని ఏ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జంజనం కోటేశ్వర రావు హెచ్చరించారు. శనివారం స్థానిక ఆంధ్ర రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఐదు కోట్ల ప్రజలకు ఎన్నికలకు ముందు అనేక హామీలు ఇచ్చారని, వాటిల్లో పెన్షన్ మాత్రమే అమలు చేస్తున్నారని అన్నారు. మిగతావి అమలు చేయడం లేదని విమర్శించారు. నాయకులు ఈ విషయాన్ని గమనించి మిగిలిన హామీలను నెరవేర్చాలని కోరారు.

కేక్ కట్ చేస్తున్న కృష్ణ అభిమానులు

## ఘనంగా కృష్ణ జయంతి వేడుకలు

**ప్రజాశక్తి - తాడేపల్లి**

సినీనటులు సూపర్ స్టార్ కృష్ణ జయంతి వేడుకలు ఉండవల్లి సెంటర్‌లో శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా లింగం శెట్టి అసోసియేట్స్ అధినేత లింగం శెట్టి కిషోర్ కుమార్, బాలాజీ స్వీట్స్ ప్రసాద్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ తెలుగు సినిమా చరిత్రలో నటశేఖరుడు కృష్ణ ప్రస్థానం అద్భుతమైనదన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ స్టార్ కఅష్ణ అభిమానులు సిగిరి శెట్టి రాజా రమేష్, దాసరి కఅష్ణ, మలిశెట్టి పండు, సిగిరి శెట్టి శ్రీనివాస్ రావు, గోపాలం కొండలరావు, సందు అప్పారావు, కోడె సుబ్బారావు, బసివి రెడ్డి, దుర్గారావు, వెంకటేష్, మిత్ర బృందం పాల్గొన్నారు.

## విజ్ఞాన్స్ యూనివర్సిటీ విద్యార్థికి పీహెచ్‌డీ

ప్రజాశక్తి-గుంటూరు

డాక్టరేట్ అందుకున్న విద్యార్థితో వీసీ, అధ్యాపకులు

వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలోని సివిల్ ఇంజినీరింగ్ విభాగం విద్యార్థి బోహ్రా వినయ్ కుమార్ జైన్‌కు తమ యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టా అందించిందని వర్సిటీ వీసీ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీసీ మాట్లాడుతూ వినయ్ కుమార్ 'పెర్ఫార్మెన్స్ అండ్ మైక్రోస్ట్రక్చరల్ క్యారక్టరైజేషన్ ఆఫ్ ఫ్లయాష్ అండ్ జీజీబీఎస్ బేస్డ్ జియోపాలిమర్ మోర్టర్" అనే అంశంపై పరిశోధన చేశారని తెలియజేశారు. అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్.రూబెన్ గైడ్‌గా వ్యవహరించారన్నారు. డాక్టరేట్ పొందిన బోహ్రా వినయ్ కుమార్ జైన్‌ను వీసీతోపాటు, డీన్‌లు, అధిపతులు, సిబ్బంది అభినందించారు.

## రౌడీయిజం చేస్తే సహించం : ఎస్పీ సతీష్ కుమార్

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లాలో ఎవరైనా రౌడీయిజం చేస్తే సహించబోమనీ జిల్లాఎస్.పి. సతీష్ కుమార్ తెలిపారు. గుంటూరు ఈస్ట్ డీఎస్పీ కార్యాలయాన్ని శనివారం ఆయన ఆకస్మిక తనీకి చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియా మాట్లాడుతూ రానున్న రోజుల్లో జిల్లాలో రౌడీషీటర్లు కనిపించకుండా చేస్తామని అన్నారు. ఇప్పటికే పలువురు పై రౌడీషీట్లు తెరిచామన్నారు.ఇప్పటికే రౌడీషీటర్లను నగరంలో లేకుండా చేశామన్నారు. తెనాలి యువకుల పై పోలీసులు దాడిచేసిన ఘటన పై ఇప్పటికే ఉన్నతస్థాయి అధికారితో విచారణకు ఆదేశించామని ఆయన తెలిపారు. తెనాలి ఘటన పై ప్రజా సంఘాలు, పౌర సంఘాలు, రాజకీయ నేతలు చేసిన ఆరోపణలకు త్వరలోనే బహిరంగ వివరణ తెలియచేస్తాం అన్నారు. ఏదైనా ఒకటి, రెండు కేసుల్లో ఉన్న వారిపై పీడీ యాక్ట్ నమోదు చేస్తామన్నారు. జిల్లాలో 167 రౌడీషీటర్లు ఉన్నారన్నారు. వారి పై ప్రత్యేక నిఘా పెట్టామనీ వారిలో ఆరుగురు పై పీడీయాక్ట్ నమోదు చేశామన్నారు. ఎప్పటికప్పుడు రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇస్తూనే ఉన్నామని తెలిపారు. ప్రలోభాలకు లొంగకుండా రౌడీషీటర్లను నియంత్రణ చేస్తామన్నారు. రౌడీషీటర్లకు కులాలను ఆపాదించవద్ద వద్దనిచట్టం ముందు ఎవరైనా సమానమేననీ తెలిపారు. ఆయన వెంట తూర్పు డి.ఎస్.పి. అబ్దుల్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీని పరిశీలించిన కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారమే పింఛన్ల పంపిణీ పూర్తి చేస్తున్నట్లు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. కమిషనర్ వడ్డెగూడెంలోని పింఛన్ల పంపిణీని పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 1వ తేదీ ఆదివారం అయినందున ముందురోజే పింఛన్లు పూర్తి స్థాయిలో పంపిణీ చేయాలని ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు. అనంతరం లాంచస్టర్ రోడ్డులో పారిశుధ్య పనులు, జాతీయ రహదారి వద్ద అవుట్‌ఫాల్ డ్రైన్‌ని పరిశీలించి, సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జాతీయ రహదారి దగ్గర అవుట్ ఫాల్ డ్రైన్ ని పరిశీలించి పారిశుధ్య కార్మికులు మధ్యాహ్నం సమయంలో అంతర్గత డ్రైన్లను శుభ్రం చేసేలా కార్యదర్శులు, ఇన్స్పెక్టర్లు పర్యవేక్షణ చేయాలన్నారు. అంతర్గత డ్రైన్ల నుండే ప్లాస్టిక్ వ్యర్థాలు ఔట్‌ఫాల్ డ్రైన్లలో కలిసి మురుగు పారుదలకు అడ్డుగా ఉంటున్నాయన్నారు. అవుట్‌ఫాల్ డ్రైన్ల కల్వర్ట్‌ల వద్ద గ్రిల్స్ ఏర్పాటు చేసి, ఎప్పటికప్పుడు వ్యర్థాలు తొలగించాలని ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. పర్యటనలో ఎస్ఎస్ రాంబాబు, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మహిళలకు స్వయం ఉపాధి పరికరాలు పంపిణీ

ప్రజాశక్తి-గుంటూరు

బ్రైట్ హారిజన్ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక పొన్నూరు రోడ్డులోని ఎం.కన్వెన్షన్ సెంటర్‌లో మహిళా సాధికారత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పేద మహిళలను గుర్తించి వారికి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా కుట్టు మిషనులు, పిండి రుబ్బుకొనే గ్రైండర్లు, కిరాణా, ఫ్యాన్సీ షాపు నడుపుకొనుటకు సామానులు అందజేశారు. ఈ సందర్భంగా బ్రైట్ హారిజన్ ఫౌండేషన్ చైర్మన్ ఎంకెఎస్ మొహియుద్దీన్ మాట్లాడుతూ బ్రైట్‌హారిజన్ ఫౌండేషన్ రాజకీయాలకు అతీతంగా పేదమైనారిటీ ప్రజల విద్యా, ఉపాధి, ఉద్యోగ కల్పన మీద పనిచేస్తున్నామని తెలియచేశారు.రాష్ట్రంలో ముస్లిం మహిళలకు స్వయం ఉపాధి పెంచి మహిళా సాధికారత సాధించాలని స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అందులో భాగంగానే గుంటూరులో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి దాదాపు 400 పైగా మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ అందించామని తెలియజేశారు. బ్రైట్ హారిజన్ ఫౌండేషన్ జనరల్ సెక్రెటరీ సయ్యద్ చాంద్‌భాష మాట్లాడుతూ గతంలో కూడా తమ సంస్థ ద్వారా పేద ముస్లిం విద్యార్థులకు రెండు సంవత్సరాల పాటు నీట్ కోచింగ్, ఎస్సై, కానిస్టేబుల్ పరీక్షలకు శిక్షణ అందించామన్నారు.కార్యక్రమంలో బ్రైట్ హారిజన్స్ ఫౌండేషన్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ డాక్టర్ ఖలీల్ ఇబ్రహీం, డాక్టర్ సలీం పాషా, షేక్ అన్సర్‌బాబు, సంస్థ జాయింట్ సెక్రెటరీ ఎస్ఎకె బాబావలి, కోశాధికారి షేక్ మస్తాన్‌వలి, సహాయ కార్యదర్శులు షేక్.అబిద్ భాష, ఎస్ఎకె జిలానీ, షేక్. హుస్సేన్ పాల్గొన్నారు.

కుట్టుమిషన్లు అందచేస్తున్న బ్రైట్ హారిజన్ ఫౌండేషన్ చైర్మన్

# కోవర్ట్ రాజకీయాలు - కూటమిలో కలకలం

ఉమ్మడి గుంటూరు జిల్లాలో టిడిపి కూటమి ప్రభుత్వంలో కోవర్ట్ రాజకీయాలు కలకలం రేపుతున్నాయి. మాచర్ల నియోజక వర్గం వెల్దుర్తి మండలం గుండ్లపాడు వద్ద ఇటీవల జరిగిన టిడిపి నేతల హత్యాఘటన లో వైసిపి నేతలతో కలిసి టిడిపి నేతలు సొంత పార్టీ వారిని హత్య చేశారనీ ఎం.ఎల్.ఏ. జూలకంటి బ్రహ్మా రెడ్డి ప్రకటించడం కూటమి పార్టీ లలో పెద్ద చర్చ కి దారితీసింది. చివరికి ఈ అంశం టిడిపి మహానాడు వేదిక పై సీఎం చంద్రబాబు నాయుడు పార్టీ రాష్ట్ర నేతలకి శ్రేణులకు తీవ్ర హెచ్చరిక చేసే వరకు వెళ్ళింది. గుండ్లపాడు టిడిపి నేతల హత్య వెనుక టిడిపి నేతల మధ్య ఆధిపత్య పోరు ప్రధాన కారణంగా పల్నాడు జిల్లా ఎస్.పి. కె. శ్రీనివాసరావు ప్రకటించిన కొద్ది గంటలకే ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి ప్రకటించడం అధికార వర్గాల్లో కలకలం రేపింది. కొంత మంది దిగువ స్థాయి అధికారులు ఇప్పటికి వైసిపి వారికి సహకరిస్తున్నారని టిడిపి నేతలు అనుమానిస్తున్నారు. ఈ పరిణామం టిడిపి నాయకులకు మింగుడు పడటం లేదు. ఈ నేపద్యంలో జిల్లాలో వైసిపి నేతలకి సంబంధం కలిగిన వైసిపి నేతల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఇప్పటికి పలువురు వైసిపి నేతలకి టిడిపి కూటమి నేతలకి మధ్య అంతర్గతంగా రాజకీయ వ్యాపార సంబంధాలు నెలకొన్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కూడా వైసిపి నేతలకి యధాతధగా పనులు జరిగిపోతున్నాయి. అక్రమ వ్యాపారాలు ఏ మాత్రం ఆగడం లేదు. గత ప్రభుత్వ హయాంలో రేషన్ మాఫియా కూటమి ప్రభుత్వంలో కొనసాగుతుంది. వైసిపి ప్రభుత్వం లో ఎవరు అయితే రేషన్ బియ్యాన్ని అక్రమంగా ఇతర ప్రాంతాలకి ఎగుమతి చేస్తున్నా టిడిపి నేతలు వారితో అవగాహన కుదుర్చుకున్నారని ఏడాది గా ఆరోపణలు ఎదుర్కొంటున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. రేషన్ మాఫియా, లిక్కర్ మాఫియా, రియల్ దందాలు, అధికారుల బదిలీల్లో వైసిపి నేతలకి టిడిపి నేతలకి మధ్య సంబంధాలు నెలకొన్నాయి. ఈ అంశం పై ఇప్పటికే నిఘా వర్గాల నుంచి సమాచారం తెప్పించుకున్న సీఎం చంద్రబాబు నాయుడు మహానాడు వేదికగా కోవర్ట్‌ల అంశం పై తీవ్రంగానే హెచ్చరికలు చేశారని కూటమి నేతల్లో చర్చ జరుగుతుంది. ఇప్పటికే పలు నియోజక వర్గాల్లో టిడిపి నాయకులు వైసిపి నాయకులతో వ్యాపార సంబంధాలు కూడా కొనసాగించడం వల్ల వారికి సంబంధించిన పనులు, అక్రమ వ్యాపారాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పోయిందని టిడిపి నేతలు చర్చించుకుంటున్నారు. మార్చి 15వ తేదీన అప్పటి గుంటూరు మేయర్ కావటి మనోహర్ నాయుడు రాజీనామా వ్యవహారం కూడా కోవర్ట్ రాజకీయాల నేపధ్యంలోనే జరిగిందనీ వైసిపి నేతలలో తీవ్ర చర్చ జరగడం కొసమెరుపు. ఒక నియోజకవర్గ వైసిపి నాయకులకి మరో నియోజక వర్గానికి చెందిన కూటమి నేతలకి సత్సంబంధాలు కలిగి ఉండటం జిల్లా రాజకీయాల్లో ప్రత్యేకత. స్థానిక నేతలతో వివాదాలు ఉన్నా మరో ప్రాంతానికి చెందిన ప్రజా ప్రతినిధులు వైసిపి వారికి సహకరి స్తున్నారని కూటమి నేతలలో తీవ్ర అసహనం వ్యక్తం అవుతుంది.

(ఎ.వి.డి.శర్మ)

## ఉపాధ్యాయుల బదిలీల్లో ఇబ్బందుల్ని పరిష్కరించాలి

ప్రజాశక్తి-గుంటూరు

యుటిఎఫ్ కార్యాలయంలో హెల్ప్‌లైన్ సెంటర్‌లో వెబ్ ఆప్షన్లు కోసం వచ్చిన ఉపాధ్యాయులు

ఉపాధ్యాయుల బదిలీలలో తరచూ ఎదురవుతున్న సమస్యలను అధికారులు పరిష్కరించాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యు.రాజశేఖర్‌రావు, ఎం.కళాధర్ కోరారు. యుటిఎఫ్ కార్యాలయంలో ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించిన హెల్ప్‌లైన్ సెంటర్‌లో శనివారం వారు మాట్లాడుతూ విద్యాశాఖ ప్రకటించిన టీచర్ల బదిలీల షెడ్యూలు ముందుకు జరిపి త్వరితగతిన పూర్తి చేయాలనే ప్రయత్నంలో హడావుడి నిర్ణయాలతో స్పష్టత లేక పోవడంతో టీచర్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. శనివారం హైస్కూల్ (స్కూల్ అసిస్టెంట్) టీచర్లు ప్రాథమిక పాఠశాలల(మోడల్) పిఎస్‌హెచ్‌ఎంలుగా బదిలీకి అవకాశం కల్పిస్తూ సాయంత్రంలోగా ఆప్షన్లు పెట్టుకోవాలని అధికారులు గడువు విధించారని, కానీ వెబ్‌సైట్‌లో అందుకు తగిన ఫార్మెట్ ఏర్పాటు చేయకపోవటంతో ఉపాధ్యాయులు ఇబ్బంది పడ్డారన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం.హనుమంతరావు మాట్లాడుతూ ఈ బదిలీలలో తరచూ ఇదే పరిస్థితి కొనసాగటం విద్యాశాఖ తీరు మారకపోవడం పట్ల ఉపాధ్యాయ సంఘాలు ఉపాధ్యాయులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పష్టమైన నిర్ణయాలు తీసుకొని వెబ్ సైట్ లో స్పష్టమైన ఫార్మేట్ అందుబాటులో ఉంచాలన్నారు. సంబంధిత లిస్టులు కనీసం ఒకరోజు ముందుగా విడుదల చేయాలని కోరారు. హెల్ప్‌లైన్ సెంటర్‌లో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు సిహెచ్.ఆదినారాయణ, జి.వెంకటేశ్వరరావు, బెల్లంకొండ ప్రసాదు, ఎండి.షకీలా బేగం తదితరులు ఉపాధ్యాయులకు సేవలు అందించారు.

మాట్లాడుతున్న టిడిపి కౌన్సిలర్లు

కౌన్సిల్లో మాట్లాడుతున్న వైసిపి కౌన్సిలర్

# రసాబాసగా తెనాలి కౌన్సిల్ సమావేశం

### టిడిపి వైసిపి కౌన్సిలర్ల పరస్పర వాగ్వివాదం - మాజీ కౌన్సిలర్ జోక్యంతో తోపులాట

ప్రజాశక్తి - తెనాలి

మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం రసాభాసగా ముగిసింది. అజెండాలో లేని జగనన్న కాలనీ అవినీతిపై టీడీపీ కౌన్సిలర్‌లు లేవనెత్తి దానిపై చర్చకు పట్టుబట్టారు. ఇది తమ పరిధిలోని కాదని కమిషనర్ ప్రకటించినా శాంతించని వారు వాదనకు దిగారు. దీనిని కొందరు వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్‌లు అడ్డుకోవటంతో వారి మధ్య పరస్పరం తోపులాట జరిగింది. తెనాలి మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని శనివారం పురపాలక సంఘ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక అధ్యక్షతన జరిగింది. అజెండాలోని మొదటి అంశం చదవటం పూర్తి కాగానే వైసిపి కౌన్సిలర్ తాడిబోయిన రామయ్య గాలి వానలకు పడిపోయిన పలు చెట్లను ఆక్రమంగా ఒక అవుట్ సోర్సింగ్ ఉద్యోగి బయటకు పంపి సోమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. విచారణ జరుపుతామని చైర్‌పర్సన్ హామీ ఇచ్చారు. ఇంతలో టీడీపీ కౌన్సిలర్‌లు తాడిబోయిన బ్రహ్మేశ్వరరావు, పసుపులేటి త్రిమూర్తిలు లేచి జగనన్న కాలనీలో ఇళ్లు నిర్మించేందుకు కాంట్రాక్టర్‌లు పేదల నుంచి డబ్బులు వసూలు చేశారని ఆరోపించారు. అలాగే ఇసుక, ఇనుము సరఫరాలో కూడ అవినీతి జరిగిందని దీనిపై వివరణ ఇవ్వాలని కోరారు. కేవలం లబ్ధిదారుల ఎంపిక మాత్రమే మున్సిపాలిటీ చూసిందని, మిగిలిన అంశాలతో మునిసిపాలిటీకి సంబంధం లేదని కమిషనర్ బండి శేషన్న తెలిపారు. అయినా శాంతించని టీడీపీ కౌన్సిలర్‌లు సమాధానం చెప్పాలని పట్టుబట్టారు. ఇంతలో వైసిపి కౌన్సిలర్లు ఆవుల కోటయ్య, తోట రఘురామ్ జోక్యం చేసుకోవడంతో ఇరు పార్టీల కౌన్సిలర్లు పరస్పరం తోపులాటకు దిగారు. వెంటనే చైర్పర్సన్ సమావేశాన్ని కొద్దిసేపు వాయిదా వేశారు. అదే సమయంలో చైర్‌పర్సన్ రాధిక భర్త, మాజీ కౌన్సిలర్ తాడిపోయిన రమేష్ అక్కడకు వచ్చి కౌన్సిల్ సజావుగా జరిగేందుకు సహకరించాలని టీడీపీ కౌన్సిలర్‌లను కోరారు. తిరిగి సమావేశం ప్రారంభమైనా గత ప్రభుత్వంలో అవినీతి జరిగిందంటూ టిడిపి కౌన్సిలర్‌లు అనటంతో మరలా వారి మధ్య వాదులాటతో పరిస్థితి అదుపు తప్పుతుందని గమనించిన చైర్ పర్సన్ సమావేశం ముగిసి నట్టు ప్రకటించారు.. సమావేశంలో వైస్ చైర్మన్‌లు మాలేపాటి హరిప్రసాద్, అత్తోట నాగవేణి, అసిస్టెంట్ కమిషనర్ వీఎం లక్ష్మిపతి రావు, ఇన్‌చార్జి ఎంఈ ఆకుల శ్రీనివాసరావు, పలువురు కౌన్సిలర్‌లు, కో అప్షన్ సభ్యులు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

**టిడిపి ఫిర్యాదు :** వైసిపి హయాంలో జగనన్న కాలనీ పేరిట ఇనుము, ఇసుక, సిమెంటు, లబ్ధిదారుల ఖాతాలో నుండి సొమ్ములు మాయం చేశారని, దానిపై కౌన్సిల్లో ప్రశ్నిస్తే దుర్భాషలాడి దౌర్జన్యానికి దిగారని టిడిపి ఫ్లోర్ లీడర్ పసుపులేటి త్రిమూర్తి, కౌన్సిలర్ దేశ యుగంధర్ టూ టౌన్ పోలీసులకు వైసిపి కౌన్సిలర్‌లమీద ఫిర్యాదు చేశారు.